


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 40, పేజీలు - 08
శుక్రవారం, జూన్ 7, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కరిగిపోయిన ఓటు బ్యాంక్

### - బీఆర్ఎస్ కోలుకునే అవకాశం లేదా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 37.35 శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు 16.68 శాతం ఓట్లు మాత్రమ వచ్చాయి. అంటే ఐదు నెలల కాలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓట్లు 21 శాతం పక్క పార్టీలకు వెళ్లిపోయాయి. అందులో కొంత కాంగ్రెస్.. అత్యధికంగా బీజేపీ పొందాయి. అంటే బీఆర్ఎస్ పార్టీ శరవేగంగా కరిగిపోతోంది. ఆ బలాన్ని బీజేపీ అందుకుంటోంది. దీనికి కారణం బీఆర్ఎస్‌కు బలమైన ఓటు బ్యాంక్ లేకపోవమే అనుకోవచ్చు.

**బలమైన బేస్ లేని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్**

రాజకీయ పార్టీ బలంగా ఉంది అని చెప్పుకోవాలంటే అందరూ చూసే ఒకే ఒక్క పాయింట్ ఆ పార్టీకి ఎంత ఓటు షేర్ ఉంది అనే. ఈ ఓటు షేర్ అనేది రాజకీయ వ్యవహారిక భాషలో ఓటు బ్యాంక్ అని చెప్పుకోవచ్చు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే వారందర్నీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. ఓటు బ్యాంక్ ఉన్న పార్టీకే విలువ ఉంటుంది. ఈ ఓటు బ్యాంక్ ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో క్రియేట్ చేసుకుంటూ ఉన్నాయి. కులం, మతం, ప్రాంతం, భావోద్వేగ అంసాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే. ప్రస్తుతం దేశంలో అయినా రాష్ట్రాల్లో అయినా రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే కులాల సపోర్టుతోనే. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే.

**ప్రాంతీయ భావోద్వేగం ఆధారంగా బీఆర్ఎస్ ఓటు బ్యాంక్**

కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు కుల బలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని అయితే ప్రాంత భావనతో అయితే ఏకపక్ష విజయాలు వస్తాయి ప్రజలంతా ఓటు బ్యాంక్ అవుతారని అనుకున్నారు.

6లో

## లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ.?

### - ప్రతిపాదిస్తున్న సీనియర్లు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఊహించని రీతిలో ప్రతిపక్ష కూటమి పుంజుకోవడం వల్ల దేశ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మొగ్గు పూర్తిగా బీజేపీపై వైపే ఉంటుందని అనుకున్నా ప్రతిపక్షాలూ గట్టిగానే నిలబడ్డాయి. ఇండీ కూటమిలో సంప్రదింపులు, చర్చలు కొనసాగుతున్నాయి. అటు ఎన్డీఏ కూటమి కూడా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్దతుని కూడగట్టుకుంటోంది. ఈ క్రమంలోనే లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎవరుంటారన్న చర్చ ఇండీ కూటమిలో మొదలైంది. మొత్తం సేనను ముందుండి నడిపించిన రాహుల్ గాంధీకీ ఆ అవకాశం దక్కుతుండొచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. బీజేపీ తరవాత ఎక్కువ సీట్‌లు వచ్చింది కాంగ్రెస్‌కే. అంటే ప్రతిపక్ష హెూదా ఈ పార్టీకి వచ్చేసింది. అందుకే ఈ పార్టీకి చెందిన రాహుల్ గాంధీనే ప్రతిపక్ష నేతగా ఉంటారన్న చర్చ మొదలైంది. రాహుల్ గాంధీయే అపోజిషన్ లీడర్ గా ఎన్నికవుతారని సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ సీనయర్ నేతలు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు. అయితే కాంగ్రెస్ పార్లమెంటరీ మీటింగ్‌లో దీనిపై తుది

6లో

## చంద్రబాబుకు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్

- విభజన అంశాలపై కీలక వ్యాఖ్యలు
- ఘన విజయం సాధించటం పట్ల అభినందనలు
- తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీలో కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ కాల్ చేశారు. ఏపీ ఎన్నికల్లో కూటమి ఘనవిజయంపై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే ఎక్స్ లో చంద్రబాబుకు ఓసారి శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ గురువారం నేరుగా ఫోన్ చేసి మాట్లాడారు. కొత్తగా ఏర్పాటు చేసే ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ సంకేతాలు ఇచ్చారు. చంద్రబాబుకు ఫోన్ కాల్ లో శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, అనంతరం

6లో

## ఇక కొత్త చంద్రబాబును చూస్తారు

### - ఎంపీలతో భేటీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

- 'చంద్రబాబు' మారరు అనే అపవాదు ఉంది, ఇక అలా ఉండదని వ్యాఖ్య
- ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండదన్న చంద్రబాబు
- తన కోసం ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారన్న టీడీపీ అధినేత
- ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి పని చేయాలని సూచన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఇకపై మీరు మారిన చంద్రబాబును చూస్తారు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమ పార్టీ ఎంపీలతో చేసిన వ్యాఖ్యలివి. ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రం ఉండదని రాజకీయ పాలన ఉంటుందని నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 'చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది. ఇకపై అలా ఉండదు. మీరే ప్రత్యక్షంగా చూస్తారు' అని టీడీపీ చీఫ్ అన్నారు. ఎంపీలందరూ తరచూ తనను వచ్చి కలవాలని సూచించారు. తాను ఎంత బిజీగా ఉన్నా, వారితో

6లో

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాదే ప్రభుత్వం

- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం
- మా పార్టీ అభ్యర్థులు సత్తా చాటారు
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు రిపీట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. 2019లో 4 స్థానాలు గెలుచుకున్న ఆ పార్టీ ఈ సారి ఎన్నికల్లో మరో నాలుగు స్థానాలతో కలిపి మొత్తం 8 చోట్ల విజయం సాధించింది. బీజేపీ విజయం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర ప్రజలు అధిక స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించారని చెప్పారు. లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయంగా ఉండాలని ప్రజలే భావిస్తున్నారనే విషయం అర్థమవుతోందని చెప్పారు. తెలంగాణలో బీజేపీకి భవిష్యత్తు ఉందని ప్రజలు కట్టబెట్టిన విజయంతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాము గెలవబోయే స్థానాలపై స్పష్టతనిచ్చారు. అసెంబ్లీ

6లో

## పచ్చమూకల నుంచి రక్షించండి

### - గవర్నర్‌కు వైఎస్ జగన్ రిక్వెస్ట్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు ముగిశాయి కూటమి కొత్త ప్రభుత్వం త్వరలోనే ఏర్పాటుకానుంది. ఎన్నిల కౌంటింగ్ తర్వాత కూటమి విజయం సాధించడంతో టీడీపీ నేతలు, కార్యకర్తలు తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని వైఎస్సార్‌సీపీ ఆరోపిస్తోంది. ఎన్నికల కౌంటింగ్ తర్వాత జరుగుతున్న ఘటనలపై.. సాయంత్రం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేయాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించింది. అలాగే ఈ ఘటనలపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 'రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైయస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికార పార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి

6లో

## చేప ప్రసాదం పంపిణీకి విస్తృత ఏర్పాట్లు

### - ఈనెల 8 నుంచి సరఫరా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మృగశిర కార్తె రానుండటంతో హైదరాబాద్ లో చేప మందు ప్రసాదం అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్తమా సహా శ్వాసకోస సంబంధిత ఇబ్బందులు ఉన్నవారికి బత్తినసోదరుల ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఈ చేపమందును ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది సైతం చేపప్రసాదం అందించనున్నారు.

**చేప ప్రసాదం పంపిణీ**

మృగశిరకార్తె ప్రారంభం కానుండటంతో ఈనెల 8 నుంచి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో చేపమందు ప్రసాదం పంపిణీ చేయనున్నారు. బత్తిన కుటుంబం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏటా పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా చేపమందు అందించనుండటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్తమా ఉన్న రోగులకు ఈ చేపమందు దివ్య ఔషధంలా పనిచేస్తుందన్న ప్రచారం నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల నుంచేగాక మహారాష్ట్ర, కర్ణాటక నుంచీ పెద్దఎత్తున ప్రజలు తరలివస్తుంటారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కౌంటర్లు ఏర్పాటు చేసి వరుస క్రమంలో ఈ మందు అందజేస్తారు. మృగశిరకార్తె రోజు అందించే ఈ చేపమందు ప్రసాదం కోసం ముందురోజు రాత్రికే వచ్చి క్యూలైన్‌లోనే

6లో

## మళ్లీ జగన్ కేసుల విచారణ

### - సీబీఐ కోర్టులో ముహూర్తం ఖరారు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏపీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగలనుంది. ఇప్పటివరకూ సీఎం హెూదాలో ఉంటూ హైదరాబాద్ సీబీఐ కోర్టులో తన అక్రమాస్తుల కేసు విచారణకు హాజరుకాకుండా వాయిదాలపై వాయిదాలు కోరుతూ విచారణ ఆలస్యం చేసిన జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఎన్నికల ఫలితాల

6లో

## ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం నేటి నుంచి పునః ప్రారంభం కానున్నట్లు ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందు వల్ల ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం హైదరాబాద్ నగరంలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. కాగా, ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రజలంతా తమ సమస్యలను ప్రజావాణి ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు. దీంతో పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు చేయడం ప్రారంభించారు.

6లో

## హైదరాబాద్‌లో కుండపోత

### - ట్రాఫిక్ జామ్

6లో



# నల్లగండ్లలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పైనుంచి పడి వ్యక్తి మృతి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నలగండ్లలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ప్రాథమిక సమాచారం మేరకు.. నలగండ్లలో రంజై వైభవ్ అనే సంస్థ నిర్మాణాలు చేపట్టింది. అండర్ కన్స్ట్రక్షన్ లో ఉన్న భవనంలో పనిచేస్తుండగా భవనం పైనుంచి పడి రమేష్



సింగ్ (40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న చందానగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ తరలించారు.అయితే రమేష్ ఎలా చనిపోయాడు. రంజై వైభవ్ అనే నిర్మాణ సంస్థకు అనుమతులు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రారంభమైన బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దాసరి లక్ష్మి



**మంథని ( ప్రశ్న న్యూస్)** గుంజపడుగు హైస్కూల్ పాఠశాలలో ప్రధానోపాధ్యులు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించి పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచడం పాఠశాలలో ఉత్తమ మౌలిక సదుపాయాలు కల్పించడానికి తీసు కోవాల్సిన చర్యల గురించి చర్చించారు.అనంతరం బడి బాట ప్రతిజ్ఞ నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల తో. సహజ పద్దతిలో స్వేచ్ఛ పూర్వక వాతావరణం లో విద్యార్థుల లో సమగ్ర వికాసం జరిగేలా బోధన జరుగుతుందని...ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత విలువలు కలిగి మంచి స్థానాల్లో నిలుస్తున్నారని కాబట్టి విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని మనవి చేసారు.ఇంకా ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బోగే స్వరూప, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శివలీల ,సురేష్, పోచయ్య ,భూమయ్య, రవీందర్, స్వామి, ప్రభాకర్ ,వామనమూర్తి, మాధురి, పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# బిహెచ్ఎల్ ఏంఐజీ లో అనుమానంతో భార్య గొంతుకోసిన భర్త






**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** అనుమానం పెను భూతంగా మారడంతో విచక్షణ కోల్పోయిన భర్త కట్టుకున్న భార్యను దారుణంగా గొంతుకోసి హత్యకు యత్నించిన ఘటన శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి ప్రాథమిక సమాచారం ప్రకారం.. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలో నివాసం ఉంటున్న తులసి (45 ) భర్తకు దూరంగా ఉంటూ పిల్లలతో కలిసి స్థానికంగా కర్రీ పాయింట్ నడుపుతుంది.చాలాకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో వేరు వేరుగా ఉంటున్నారు.గతంలో తులసి పై అనుమానంతో ఆమె భర్త జగన్నాథం గొడవలు పడేవాడు. పలుమార్లు ఇరువురికి పెద్దలు నచ్చచెప్పినా వీరి మధ్య సయోధ్య కుదరలేదు.భార్యపై అనుమానంతో రగలిపోతున్న జగన్నాథం బుధవారం రాత్రి ఆమె ఇంటికి వచ్చాడు.ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఆమె గొంతుకోసి పారిపోయాడు. బాధితురాలి అరుపులతో అక్కడికి చేరుకున్న స్థానికులు తీవ్రరక్త స్రావంతో బాధపడుతున్న బాధితురాలిని నలగండ్లలోని సిటిజెన్ హాస్పిటల్కు తరలించారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితురాలికి చికిత్స కొనసాగుతుంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

# పర్సవేన కళ్యాణి ఆత్మహత్యకు కారకులెవరు?




**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపాలిటీ పరిధిలోని మంథని నడిఒడ్డు పట్టణంలోని ఎరుకల గూడెంలో నివాసం ఉంటున్న పర్సవేన కళ్యాణి ఆత్మహత్యకు కారకులు ఎవరు? ఇంతకుముందు రవిశ్యామ్అనే వ్యక్తి మీద కళ్యాణి అనే అమ్మాయి ఫిర్యాదు చేసినా కూడా పోలీసులు మందలించి వదిలిపెట్టారు. ఇట్టి విషయంలో రవిశ్యాం అనే వ్యక్తి వివాహేతర సంబంధం కలిగి ఉన్నప్పుడు తీసిన ఫోటోలు వీడియోలు సామాజిక మాధ్యమాలలో పెడతానని వేధింపులకు గురి చేస్తూ డబ్బులు ఇవ్వాలని తనతో బయటికి రావాలని ఆమెను తరచు వేధించడం వల్లే ఆమె చనిపోయిందని వాదనలు వినిపిస్తున్నాయి ఆమె ఆత్మహత్య చేసుకుందా? లేదా హత్య చేశారా?అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ కోణంలో భర్త ఆమె అత్త మీద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు మరి వీళ్ళు కూడా హత్య చేసి ఉంటారా? అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇద్దరు చిన్నపిల్లలు కలిగిన తల్లి ఆత్మహత్య చేసుకుందా? లేదా హత్య చేయించారా? అనే కోణంలో దర్యాప్తు చేయాలని పోలీసులను కోరుతున్నారు. రవిశ్యామ్ అనే వ్యక్తి వల్ల కళ్యాణి చనిపోయిందనే వాస్తవం ప్రజలు అందరినోళ్లలో వినిపిస్తుంది మరి రవిశ్యామ్ మీద కేసు పెట్టి జైలుకు పంపించారా ఇంకా ఏమైనా కోణంలో దర్యాప్తు చేస్తున్నారా ఈ ఆత్మహత్య వెనుక ఎంతటి వారు ఉన్నా చట్టం ముందు దోషులు అనితెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ప్రజాస్వామ్య దేశంలో బతకడానికి ఎన్నోచట్టాలు ఉన్నాయి ఈ చట్టాలను అపహాస్యం చేస్తున్నారా లేదా రక్షిస్తున్నారా ఒక మహిళను ఆత్మహత్య చేసుకునే విధంగా వ్యవహరించే హక్కు ఎవరికీ లేదు ఇది చాలా దుర్మార్గమైన హేయమైన చర్యని ప్రజలు రకరకాలుగా సభ్య సమాజం తలదించుకునే విధంగా చర్చించుకుంటున్నారు.

# బిఆర్ఎస్ ,బీజేపీ చీకటి ఒప్పందం వల్లే కాంగ్రెస్ ఓడి పోయింది,

**హఫీజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్**



పార్లమెంట్ ఎన్నికల్లో ఓడినా నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దే అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ పేర్కొన్నారు, మెదక్ లొ ఆయన విలేకరుల సమావేశం లొ మాట్లాడు తు బిఆర్ఎస్ బిజెపి చీకటి ఒప్పందం లొ భాగంగా ఒకటి అయ్యే కాంగ్రెస్ ఓడించడానికి కుట్ర చేశా రాని ఆరోపించారు, ఇద్దరి అంతర్గత ఒప్పందం వల్లే బిజెపి అభ్యర్థి గెలిచారు అని అన్నారు,తెలంగాణ రాష్ట్రము లొ బిఆర్ఎస్ పార్టీ పూర్తి గా తమ ఓట్లను బిజెపి కి బదిలీ చేసింది అని, దానికి నిద్దర్శణమే 17స్థానాల్లో 14స్టానాలో 3వ స్థానానికి పరిమితం అయంది, 7స్టానాలో డిపాజిట్ కోల్పోయేంది అని అయన అన్నారు, కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసిన ప్రజలకు, గెలుపు నకు కృషి చేసిన నాయకులకు, ఎమ్మెల్యే లకు జిల్లా, మండల రాష్ట్ర నాయకులు అందరికి ధన్యవాదములు బ్లాక్ కాంగ్రెస్ తరపున తెలియ చేస్తున్న మని అయన పేర్కొన్నారు.

# విద్యా దోపిడీని అరికట్టాలి.

**- అడ్మిషన్ల పేరుతో వ్యాపారాలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలిలి.**

**- సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** ప్రవేట్ పాఠశాలలో విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ పెద విద్యార్థులకు ఉచితంగా సీట్లు కేటాయించాలి. సి పి ఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం.నూతన విద్యా సంవత్సరం మొదలుకాక ముందే ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల పేరుతో విద్య వ్యాపారాన్ని ప్రారంభించేశాయని, కొన్ని కార్పొరేట్ స్కూల్స్ లో ఎల్కేజీలో పిల్లలను జాయిన్ చేయాలంటే కనీసం రూ. లక్ష చెల్లించాల్సినా పరిస్థితి ఏర్పడిందని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం అన్నారు. గురువారం నర్సాపూర్ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్పోరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. మెరుగైన ఉచిత విద్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పెద విద్యార్థులకు సీట్లు కేటాయించాలని ఉన్నప్పటి ఎక్కడ అమలు కావట్లేదని గుర్తుచేశారు. జిల్లాలో అనేక మంది పేద కుటుంబాల తల్లి తండ్రులు తమ పిల్లల విద్య కోసం తాహతుకు మించి ఖర్చు చేస్తూ అప్పులు చేస్తూ పిల్లల్ని చదివిస్తున్నారని అన్నారు. ఫీజుల దోపిడీపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, ఇదో వ్యాపారంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో అద్భుతంగా పనిచేసేలా ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం కార్పోరేట్ విద్యా సంస్థలలో ప్రోత్సహించే విధంగా చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు.

ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేవు, బాలికలకు టాయిలెట్లు లేవు, ఉన్నా నీటి వసతి లేదు, వాటిని రోజు శుభ్రం చేసేవారు లేరనారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారనీ ప్రశ్నించారు. ఇప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేసే టీచర్లు, లెక్చరర్లు అత్యున్నత ప్రతిభ కలిగినవారే ఉన్నారన్నారు. వీరంతా తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి నియామక పరీక్షల్లో ఉత్తీర్ణులై ఎన్నికైనవారే, ప్రభుత్వ విధానాలే ప్రభుత్వ విద్యాలయాల్లో బోధనను పడకేసేలా చేస్తుందన్నారు. బోధనాభ్యసన విషయాల్లో విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలవల్ల టీచర్లు స్వేచ్ఛగాచదువుచెప్పలేకపోతున్నారని తెలిపారు.ఇప్పటికైన ప్రభుత్వం విద్యావ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. నర్సమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, డి.మల్లేశం, సంతోష్, వాసు, నాయకులు దాసు, శేఖర్, రాములు, శుకూర్, శంకరయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఇలకాలో విచ్చలవిడిగా రేషన్ బియ్యం దందా.



మంథని పట్టణంలోని పౌరసరఫరాలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని కొంతమంది దళారులు రింగై ప్రజల బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని ప్రజలు తీసుకున్న బియ్యాన్ని ప్రజల యొక్క బలహీనతలను ఆసరాగా



చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా ప్రజల దగ్గర తక్కువ రేటుకు కొని ఎక్కువ రేటుకు అమ్మడానికి రేషన్ బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తున్నారు , ఇట్టి అక్రమ దందా ఎవరి కనుసన్నల్లో జరుగుతుందో ఎవరికి అర్థం కావడం లేదు. అస్లాం అనే వ్యక్తి ఈ రేషన్ బియ్యాన్ని ఎక్కడ తీసుకువచ్చి ఎక్కడికి సరపరా చేస్తున్నారో దీని వెనకాల ఎవరెవరున్నారో విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేయాలని సివిల్ సప్లై అధికారులు కూడా దీనిపై డేగ కన్ను వేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి అక్రమాల, అక్రమ దందాలు మంథని పట్టణంలో ఎన్నో జరుగుతున్న ప్రభుత్వమును పరిపాలించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలు కట్టే పన్నుల రూపంలో ప్రభుత్వ అధికారులకు సేవారూపంలో రుసుం ప్రభుత్వం చెల్లిస్తుంది .మరి ప్రజలకు ఎంత మేరకు సేవ చేస్తున్నారో అర్థం కావడం లేదు ఇట్టి విషయాలను ఎవరు పరిష్కరిస్తారు. ఈ పరిష్కారానికి మార్గదర్శకులు ఎవరు? ఈ దందాను అరికట్టేది నాదులెవరు? ఈ దందాకు ఫులిస్టాప్ పెట్టి వ్యవహరించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఇలాంటి అక్రమ దందాలు చేసే వాళ్ళు కోట్లకు పడగలెత్తుతున్నారు పేద ప్రజలు ఇంకా నిరుపేదలుగానే మిగిలిపోతున్నారు. ఇలాంటి రేషన్ బియ్యం అక్రమ దందాలపై జిల్లా పరిపాలన అధికారులు వెంటనే స్పందించి చర్యలు గైకొన వలసిందిగా ప్రజలు వేడుకుంటున్నార.

# మీసేవ, ఆధార్ కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

**మెదక్ జిల్లా ఇ.డి.యం సందీప్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా మీసేవ,ఆధార్ కేంద్రాల నిర్వాహకులు నిర్వాహకులతో రాష్ట్ర ఈ ఎస్ డి కమీషనర్ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ సూచనలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఈడీఎం మేనేజర్ సందీప్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని ఆన్లైన్ కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తే తక్షణంచర్యలుతీసుకుంటామన్నారు. ఆన్లైన్ కేంద్రాల్లో తప్పని సరిగా సిటిజన్ చార్టర్ లు ,అధికారుల పేర్లు,ఫోన్ నంబర్లను రాయలన్నారు. ఆన్లైన్ కేంద్రాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్నారు. ఆన్లైన్ కేంద్రాల్లో నూతనంగా టీఎస్ స్థానం లో టీజీ రాశీదులను అందించాలన్నారు.అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఉన్నత అధికారులు తనిఖీ కి వచ్చినపుడు అన్ని రకాల రిజిస్టర్ లను సరైన పద్ధతిలో నమోదు చేసి చూపించాలన్నారు. రిజిస్టర్ నమోదులో పారదర్శకత పాటించక పోతే చర్యలు తప్పవన్నారు.ఆన్లైన్ కేంద్రాల్లో అదనపు రాబడి కోసం కేంద్ర సర్వీసులను ఉపయోగించుకోవాలి కానీ అదనపు చార్జీలు వసూలు చేస్తే మాత్రం తక్షణం చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆన్లైన్ కేంద్రాల్లోనీ విదివిధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో టీ జి టీ స్ డి ఎం శశికాంత్, సి ఎస్ సి డి ఎం రాజు, ఆన్లైన్ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి సెక్షన్ అధికారుల ఫోన్ నంబర్లు

| SL.No | DESIGNATION/SECTION | PHONE NO. |
|---|---|---|
| OPERATION CIRCLE-JAGTIAL | | |
| 1 | Assistant Engineer/OP/T-1/Jagtial | 9440811462 |
| 2 | Assistant Engineer/OP/T-2/Jagtial | 9440811463 |
| 3 | Assistant Engineer/OP/T-3/Jagtial | 7901045322 |
| 4 | Assistant Engineer/OP/Chelgal | 9440811467 |
| 5 | Assistant Engineer/OP/Polasa | 9491058667 |
| 6 | Assistant Engineer/OP/Raikal | 9440811468 |
| 7 | Assistant Engineer/OP/Oddelingapur | 9440851083 |
| 8 | Assistant Engineer/OP/Sarangapur | 9440811470 |
| 9 | Assistant Engineer/OP/Beerpur | 7901678209 |
| 10 | Assistant Engineer/OP/Dharmapuri | 9440811469 |
| 11 | Assistant Engineer/OP/Nerella | 9440814976 |
| 12 | Assistant Engineer/OP/Rajarampally | 8333923889 |
| 13 | Assistant Engineer/OP/Velgatur | 9440811486 |
| 14 | Assistant Engineer/OP/Mallial | 9440811473 |
| 15 | Assistant Engineer/OP/Ramannapet | 8333923893 |
| 16 | Assistant Engineer/OP/Pudur | 9440811474 |
| 17 | Assistant Engineer/OP/Kodimial | 7901678206 |
| 18 | Assistant Engineer/OP/Pegadapally | 9440811475 |
| 19 | Assistant Engineer/OP/Bathikepally | 7901045339 |
| 20 | Assistant Engineer/OP/Gollapally | 9440811472 |
| 21 | Assistant Engineer/OP/Chilvakodur | 8333923884 |
| OPERATION DIVISION-Metpally | | |
| 1 | Assistant Engineer/OP/Metpally Town-1 | 9440811479 |
| 2 | Assistant Engineer/OP/Metpally Town-2 | 8333923891 |
| 3 | Assistant Engineer/OP/Metpally Rural | 9440811480 |
| 4 | Assistant Engineer/OP/ Ibrahimpatnam | 9440811481 |
| 5 | Assistant Engineer/OP/Medipally West | 7901092687 |
| 6 | Assistant Engineer/OP/Mallapur | 9440811482 |
| 7 | Assistant Engineer/OP/Raghavapet | 7901678207 |
| 8 | Assistant Engineer/OP/Korutla Town-1 | 9440811476 |
| 9 | Assistant Engineer/OP/Korutla Town-2 | 7901045358 |
| 10 | Assistant Engineer/OP/Korutla Rural | 9440811477 |
| 11 | Assistant Engineer/OP/Kathalapoor | 9440811478 |
| 12 | Assistant Engineer/OP/Ambaripet | 7901045427 |
| 13 | Assistant Engineer/OP/Medipally | 9440811471 |
| 14 | Assistant Engineer/OP/Mannegudem | 8333923892 |

**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లా పరిధిలోని 35 సెక్షన్ ల పరిధిలో , గాలి దుమారాల వల్ల, భారీ వర్షాల వల్ల, విద్యుత్ సంబంధిత సమస్యలు ఏర్పడినప్పుడు, మీ పరిధిలో, వినియోగదారులు సంప్రదించడానికి, విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి సెక్షన్ అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంచడం అయినది. కావున వినియోగదారులు సంబంధిత ఫోన్ నెంబర్లలో తమ నూతన కనెక్షన్లు, కరెంట్ బిల్లులు, సరఫరా లోపాలు, విద్యుత్ అంతరాయాలు, విద్యుత్ లైన్ లు తెగినచో, ట్రాన్స్ఫార్మర్ లు ఫ్యూస్ లు పోయినచో, తదితర విద్యుత్ సంబంధ సమస్యలు తెలిపినచో సకాలంలో పరిష్కరించబడుటకు అవకాశం కలుగుతుందని జి. సత్యనారాయణ,ఎస్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. అంతే గాని వినియోగ దారులు, రైతులు అనధికారకముగా విద్యుత్ సంబంధిత పనులు చేయవద్దని కోరారు.

# పాఠశాలలు తెరిచేలోపు ఏకరూప దుస్తుల్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )**స్థానిక హవేలీ ఘనపూర్ మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించాలని అధికారులను ఆదేశించారు.

ఏకరూప దుస్తుల కుట్టు పనిని మహిళా సంఘాలకు అప్పగించే ఉద్దేశం మహిళ సాధికారత అన్నారు. మహిళా సాధికారతతోనే సమానత్వం సాధ్యమైతుందన్నారు. జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు పాఠశాల ప్రారంభించే లోపు అనగా జూన్ 12వ తేదీలోపు అందించాలని , ఏకరూప దుస్తుల కుట్టు పనిలో నాణ్యత ప్రమాణాల పాటించాలని, తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ



## కంచనగూడెంలో చిరుత సంచారం

**ఏలూరు** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం కంచనగూడెం గ్రామంలో చిరుత పులి హల్ చల్ చేస్తోంది. పీక నాగేశ్వరావు చెందిన లేత దూడపై చిరుత పులి దాడి చేసింది. ఫారెస్ట్ అధికారులు అమర్చిన ట్రాప్ కెమెరాలకు చిరుత పులి సంచారం చిక్కాయి. కంచనగూడెం గ్రామస్తులకు మరియు చుట్టుపక్క గ్రామ ప్రజలకు రైతులు పొలం కి వెళ్ళినప్పుడు ఒంటరిగా వెళ్ళరాదని ఫారెస్ట్ అధికారులు సూచించారు

## నర్సీపట్నంలో కారు బీభత్సం..

# వ్యక్తి స్పాట్ డెడ్

**నర్సీపట్నం** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. నర్సీప ట్నం సీబీఎం కాంపౌండ్ వద్ద మామిడి పండ్లు విక్రయించుకునే వ్యాపారిపై కారు దూసుకుపోయింది. దీంతో ఆ వ్యాపారి కారు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేపట్టా రు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పిడుగుపాటుకు ఇద్దరు మృతి



**మెదక్** హావేలి ఘనపూర్ (మం) శంనాపూర్ లో విషాదం నెలకొంది. గ్రామంలో పిడుగుపాటుతో ఇద్దరు మృతి చెందారు. బుధవారం సాయంత్రం పొయ్యిలో కట్టెల కోసం సిద్దయ్య (50), నందు (22) అడవికి వెళ్లారు. రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో రాత్రంతా గ్రామస్తులు వెతికారు. మల్లన్నగుట్ట ప్రాంతంలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందినట్టు గుర్తించారు.



## మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అరెస్ట్‌కు రంగం సిద్ధం

**పల్నాడు** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అరెస్టుకు రంగం సిద్దమయింది. పిన్నెల్లి ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద ఉన్న నేపథ్యంలో గురువారానికి గడువు ముగియనుంది. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కూడా అరెస్టు చేయనున్నారు. అయితే ప్రస్తుతం గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరారీలో ఉన్న నేపథ్యంలో ఆయన కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పిన్నెల్లి, గోపిరెడ్డి తమ మధ్యంతర బెయిల్ మీద ఉన్న నేపథ్యంలో మరి నేడు బెయిల్ పొడిగించేందుకు హై కోర్టుని ఆశ్రయించునున్నారుని సమాచారం. నర్సాపేటలో పిన్నెల్లి ఇంటి వద్ద భారీగా మోహరించిన పోలీసులు ఏ క్షణమైనా అరెస్ట్ చేయొచ్చు అనే సంకేతాలు వినబడుతున్నాయి...

## టీడీపీ నేతలపై కత్తితో దాడి

**నెల్లూరు** రూరల్ నియోజకవర్గం లోని 34 డివిజన్లో వైసిపి – టిడిపి నేతల మధ్య ఘర్షణ నెలకొంది. టిడిపికి ఈ డివిజన్లో ఆధిక్యత రావడంతో దాడులు మొదలయ్యాయి. ఇద్దరు టిడిపి కార్యకర్తలు పై కత్తితో వైసిపి డివిజన్ ఇంచార్జ్ రియాజ్ కత్తితో దాడి చేసాడు. షేక్ ఖలీల్, పటాన్ సులేమాన్ పై కత్తితో దాడి జరిగింది. వారిని ఆసుపత్రికి తరలించారు. కార్పొరేటర్ భర్త, వైసిపి ఇన్చార్జ్ రియాజ్ పోలీసుల అదుపులో వున్నాడు. వివాదంపై ఆరా తీసి బాధితులతో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు.

## తెదేపా నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలు

**నందిగామ** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంతో అభిమానులు కార్యకర్తలు సంబరాలు నిర్వహిస్తున్నారు. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాదయాత్రగా ఆలయాలకు వస్తావని కార్యకర్తలు నేడుగా కార్యక్రమాన్ని నిర్వహించారు పెనుగంచిప్రోలు కు చెందిన మహిళలు దేవస్థానం టు దేవస్థానం పేరుతో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నుంచి తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి పాదయాత్రగా వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని వినాయకుడి గుడి వద్ద నుంచి మహిళలు పాదయాత్రగా తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు. పెనుగంచిప్రోలు మండలం లింగగూడెం గ్రామానికి చెందిన యువకులు లింగగూడెం గ్రామం నుంచి పాదయాత్రగా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ముక్కులు చెల్లించుకుని అనంతరం అక్కడ నుంచి గుణదల మేరీమాత వద్ద మొక్కలు చెల్లించుకుని ఉన్నారు. నందిగామ పట్టణానికి చెందిన తెలుగు యువత నాయకులు నందిగామ తంగిరాల సౌమ్య కార్యాలయం నుంచి పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానానికి పాదయాత్ర చేపట్టారు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుని ఉన్నారు రాష్ట్రంలో వైకాపా దుర్మార్గ పాలన నుంచి ప్రజలకు విముక్తి కలి గిందని, అందుకే ఆలయంలో మొక్కులు తీర్చుకు వేందుకు వెళుతున్నామని వారు తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న నగరి టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్

**తిరుమల** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నగరి టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల నగరి టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలంతా ఏకమై రాష్ట్రాన్ని కాపాడుకోడానికి టీడీపీకి పట్టంగట్టారన్నారు. ప్రజలు మాపై పెద్ద బాధ్యత పెట్టారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రాని చంద్రబాబు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం అనంతరం చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం 12వ తేదీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వామిగా టీడీపీ ఉండటంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు.

### కేంద్ర మంత్రి పదవికోసం

## బీకే ముమ్మర ప్రయత్నాలు

**హిందూపురం** నూతనంగా ఏర్పడనున్న కేంద్ర ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కించుకోవడానికి హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బి.కె పార్థసారథి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు , ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఎంపీలలో చూసుకుంటే బికే పార్థసారధికి రాజకీయ అనుభవం లో మొదటి స్థానం అని చెప్పవచ్చు 1996 లో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన బీకే పార్థసారథి మొట్టమొదటిగా అనంతపురం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ గా నియమితులయ్యారు 1999లో మొట్టమొదటిసారి గా హిందూపురం పార్లమెంటు నుంచి పోటీ చేసి విజయం సాధించారు అలాగే 2004లో సైతం ఎంపీగా విజయం సాధించారు , తర్వాత 2009,2014 లో పెనుకొండ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన పార్థసారథి 2019 ఎన్నికల్లో ఓటమి చెందారు, 2024 ఎన్నికల్లో మరోసారి హిందూపురం పార్లమెంట్ నుంచి పోటీ చేసి 1,32,000 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు , ఇప్పుడు జరుగుతున్న రాజకీయ పరిణామాల బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలకము కానుంది కనుక తెలుగుదేశం పార్టీకి కేంద్ర మంత్రివర్గంలో ఐదు మంది కి మంత్రి పదవులు కేటాయించాలని చంద్రబాబు నాయుడు నరేంద్ర మోడీ గారిని కోరునట్లు తెలుస్తోంది ఈ నేపద్యంలో రాయలసీమ జిల్లాల నుంచి కచ్చితంగా ఒక మంత్రి పదవి దక్కి అవకాశం ఉంది కనుక సీనియర్ అయిన బీకే పార్థసారధికే మంత్రి పదవి దక్కుతాదనే సమాచారం బికె పార్థసార సైతం తమకు మంత్రి పదవి కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారిని కోరునట్లు తెలుస్తోంది

### శ్రీవారిని దర్శించుకున్న తిరుపతి జనసేన

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుమల** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా...ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ?.తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడుతామన్నారు. తిరుపతి అభివృద్ధి పై పవన్ కళ్యాణ్,చంద్రబాబుకి అవగాహన వుందని తెలిపారు. వారి సహకారంతో తిరుపతిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు

## ఏ బాధ్యత అప్పగించినా సిద్ధం

**కోనసీమ** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఏది నిర్దేశిస్తే ఆ పని చేస్తానని అమలాపురం తాజా ఎంపీ అభ్యర్థి గెలుపొందిన గంటి హరీష్ మాధుర్ బాలయోగి అన్నారు. కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయా అనే ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. దివంగత లోక్సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ మాధుర్. అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి తొలిసారిగా ఆయన ఎంపీగా గెలిపొందారు. అయితే పార్టీ అధినేత చంద్రబాబు ఏ బాధ్యతలు అప్పగించిన దానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.

## ఏపీజీ పొన్నవోలు రాజీనామా

**విజయవాడ** అదనపు అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి రాజీనామా చేసారు. వైకాపా ఖ ఓటమితో రాష్ట్ర అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి తన రాజీనామా లేఖను సీఎస్ జవహర్ రెడ్డికి అందించారు. ఆయనతో పాటు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి, అదనపు పీపీ దుష్యంత్ రెడ్డి రాజీనామాలు సమర్పించారు. ప్రస్తుతం వెకేషన్ కోర్టు నడుస్తుండటంతో ఏజీపీలు, ఏపీపీలు కొద్దిరోజుల తర్వాత రాజీనామా చేసే ఛాన్సుంది.

## మూడు పల్టీలు కొట్టిన కారు.. ప్రయాణికులు క్షేమం

**సికింద్రాబాద్** కంటోన్మెంట్ జూబ్లి బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సిగ్నల్ వద్ద వెగంగా వెళుతుండగా కారు అడ్డు రావడంతో మరో కారు డీ కోట్టింది. కారు వేగానికి అది అదుపు తప్పి మూడు పల్టీలు కొట్టింది. ట్రాఫిక్ పోలీసులు కారు లో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసారు.

## మాజీ ఇంటలిజెన్స్ ఛీఫ్‌కు అపాయింట్ మెంట్ నిరాకరించిన చంద్రబాబు

**తాడేపల్లి** చంద్రబాబు పలువురు ఐయేఎస్, ఐపీఎస్ అధికారులు కలిసారు.ఈ నేపధ్యలో మాజీ ఇంటలిజెన్స్ ఛీఫ్ పిఎస్సార్ అంజేయులు బాబు ని కలిసేందుకు వచ్చారు. అపాయింట్మెంట్ లేదని చెప్పడంతో టీడీపీ అధినేత నివాసం నుంచి ఆంజనేయులు వెనుదిరిగారు. అయన వైకాపా కోసం పనిచేస్తున్నారనే ఆరోపణలు నేపథ్యంలో ఈసీ విధుల నుంచి తప్పించింది, మరోవైపు,మరో ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి కుడా అనుమతి నికారించారు. నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్ సమయంలో కొల్లి రఘురామిరెడ్డి కీలకంగా వ్యవహరించినవిషయం తెలిసిందే.

## సబ్బితం గ్రామవాసికి ఫార్మసీలో డాక్టరేట్



**పెద్దపల్లి** మండలం లోని సబ్బితం గ్రామానికి చెందిన పులిపాక శంకరయ్యకు ఫార్మసీ లో డాక్టరేట్ లభించింది. పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆశిష్ సుత్తీ, డాక్టర్ ఎం.రవికుమార్ పర్యవేక్షణలో అయన సమర్పించిన పరిశోధనాత్మక గ్రంథం "డెవలప్‌మెంట్, ఆప్టిమైజేషన్, క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో ఫార్ములేషన్స్ ఆఫ్ ఆల్పీనియా మ్యూటికా అండ్ ట్రేడ్‌స్కాంటియా స్పాథేసియా యాంటీ–డయాబెటిక్ యాక్టివిటీ" లో డాక్టరేట్ లభించింది. పులిపాక నర్సయ్య పులిపాక మధునమ్మ దంపతుల కుమారుడైన శంకరయ్య ఏడవ తరగతి వరకు కమాన్ పూర్ మండలం పేర పల్లి గ్రామములో చదువు కున్నాడు. పదవ తరగతి వరకు పెద్దపల్లిలోని ఇండియన్ మిషన్ సెకండరీ స్కూల్ లో, ఇంటర్ పెద్దపల్లి ప్రభుత్వ కాలేజీలో, బి.ఫార్మసీ హైదరాబాద్ లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కాలేజీలో ,ఎం.ఫార్మసీ వరంగల్ లోని వాగ్దేవి ఫార్మసీ కాలేజీలో చదువగా ప్రస్తుతం హైదరాబాద్ లోని కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు డాక్టరేట్ లభించడం పట్ల గ్రామంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళలు-యువతులు మౌనం విడి నిర్భయంగా పోలీసులను సంప్రదించండి..!

### – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల** మహిళలు పని చేసే ప్రదేశాల వద్దకి వెళ్లి అవగాహన కల్పిస్తున్న జిల్లా షీ టీమ్ బృదం.. జిల్లా వ్యాప్తంగా రద్దీగాల షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా? మహిళలను వేధిస్తున్న పోకిరీలపై 3 కేసులు,4 పెట్టి కేసులు నమోదు. మహిళలు,బాలికలు,విద్యార్థిలను వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425, లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు.? జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ బృందాల ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

మే నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 3 ఎఫ్ఐఆర్ 4 క్ పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు.

మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425. డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

## యూపీ ఎన్నికలపై బీజేపీ పోస్టుమార్టమ్

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. లోక్‌సభ ఎన్నికల్లో అనేక ప్రధాన స్థానాల్లో ఓడిపోయింది. వాటిలో ఫైజాబాద్ సీటు ఒకటి. అయోధ్య నగరం ఫైజాబాద్ నియోజకవర్గం పరిధిలోనే ఉండటం విశేషం. ఇక్కడ రాంలాలా ప్రాణ ప్రతిష్ఠ జరిగి, రామ మందిరాన్ని నిర్మించిన తర్వాత, ఈ సీటు బీజేపీకి అత్యంత సులభం అని అందరూ భావించారు. కానీ తాజా ఫలితాలు కాషాయదళాన్ని షాక్‌కు గురి చేశాయిరాంలాలా ప్రాణ ప్రతిష్ఠ జరిగిన అయోధ్య ప్రాంతంలో కాషాయం పార్టీకి చేదు అనుభవం ఎదురైంది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలుపించుకోవడంలో ముఖ్యనేతలు విఫలమయ్యారు. ఎస్పీ అభ్యర్థి అవధేష్ ప్రసాద్ 54,567 ఓట్లతో గెలుపొందారు. ఆయనకు మొత్తం 5,54,289 ఓట్లు వచ్చాయి. ఇక్కడ నుంచి పోటీ చేసిన బీజేపీ లల్లూ సింగ్‌కు 4,99,722 ఓట్లు మాత్రమే వచ్చాయి.ఈసారి అఖిలేష్ యాదవ్ అయోధ్య ఆలయం ఉన్న నియోజకవర్గంపై కొత్త ప్రయోగం చేశారు. అది జనరల్ సీటు అయినప్పటికీ, అయోధ్యలో అత్యధిక దళిత జనాభా ఉన్న పాసి కమ్యూనిటీకి చెందిన అభ్యర్థిని బరిలోకి దింపారు. అవధేష్ పాసి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరుగా ఉన్నారు. సంఖ్యాపరంగా అయోధ్యలో పాసి కమ్యూనిటీ అతిపెద్ద కులంగా ఉందిఇక్కడ లల్లూ సింగ్‌కు మూడోసారి అవకాశం ఇచ్చింది. ఆయన వరుసగా రెండు సార్లు ఇక్కడ ఎంపీగా ఉన్నారు. రాజ్యాంగాన్ని మార్చే అంశాన్ని మొత్తం ప్రతిపక్షాలకు అప్పగించింది ఇదే లల్లూ సింగ్. రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఉన్నందున మోదీ ప్రభుత్వానికి 400 సీట్లు అవసరమని లల్లూ సింగ్ స్వయంగా చెప్పారు. దీంతో ఆయన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారానికి కారణమయ్యాయి. అలాగే అపధేష్ పాసిదే అయోధ్య అనే నినాదం ముందు బీజేపీ కా మందిర్ కా ప్రతాప్, బ్రాండ్ మోదీ మాయాజాలం ఏమాత్రం పని చేయలేదు. రామమందిర శంకుస్థాపన తర్వాత దేశవ్యాప్తంగా హిందుత్వ పేరుతో ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నించింది కాషాయదళం. కానీ బీజేపీ ప్రయోగం అయోధ్యలో మాత్రమే ఫలించలేదు.రామ మందిరాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠ చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కలిసి లక్షలాది మందిని ఆలయాన్ని సందర్శించేలా చేశాయి. ప్రధాని మోదీ అయోధ్యలో రోడ్ షో నిర్వహించారు. మీరా మాంఝీ అనే దళిత మహిళ ఇంటికి వెళ్ళడం పెద్ద రాజకీయ సందేశంగా పరిగణించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఇక్కడ రెండు సార్లు ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. అయితే రామ భక్తుల పార్టీ అయిన బీజేపీ మాత్రం రామ్‌లాలా జన్మస్థలం ఎన్నికల్లో ఓడిపోయింది. సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీ పొత్తు పెట్టుకుంది. బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్ 65 వేల ఓట్లతో విజయం సాధించారు. ఈసారి 54 వేల ఓట్ల తేడాతో సమాజ్‌వాదీ పార్టీ చేతిలో ఓడిపోయారు. ఫైజాబాద్‌లో బీజేపీ ఓటమి అతి పెద్ద ఓటమి. గత కొన్ని దశాబ్దాలుగా బీజేపీకి రామమందిరం సమస్యగా ఉంది. పార్టీ ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఇదే ప్రస్తావన ఉంది. కానీ రామమందిరం కట్టాక పార్టీ ఓడిపోయింది. ఫైజాబాద్‌లో అఖిలేష్ యాదవ్ పెద్ద ప్రయోగమే చేశారు. సాధారణ లోక్‌సభ స్థానంలో దళిత అభ్యర్థిని నిలబెట్టాడు. మీరట్‌లో కూడా ఇదే ప్రయోగమే చేశాడు. కానీ రామాయణం సీరియల్ రామ్ అరుణ్ గోవిల్ అంటే ఎన్నికల్లో గెలిచాడు. అయితే లల్లూ సింగ్ మాత్రం ఫైజాబాద్‌లో ఓడిపోయారుఅవధేష్ ప్రసాద్‌కు టికెట్ ఇవ్వడంతో ఆయనకు అనుకూలమైన సోషల్ ప్రచారం చేశారు. పొరుగున ఉన్న అన్ని స్థానాల్లో వివిధ కులాల నేతలకే టిక్కెట్లు ఇచ్చారు. కుర్మీ సామాజికవర్గానికి చెందిన లాల్చి వర్మ అంబేద్కర్ నగర్ నుంచి పోటీ చేయగా, నిషాద్ వర్గానికి చెందిన నేత సుల్తాన్‌పూర్ నుంచి టికెట్ దక్కించుకున్నారు. కాగా ఫైజాబాద్ పక్కనే ఉన్న స్థానాల్లో బీజేపీ ఠాకూర్, బ్రాహ్మణ నేతలను అభ్యర్థులుగా నిలబెట్టింది. సమాజ్‌వాదీ పార్టీకి ఇప్పటికే ముస్లిం, యాదవుల ఓట్లు ఉన్నాయి. వీటికి కుర్మీ–పటేల్, నిషాద్, దళితుల ఓట్లు కూడా తోడయ్యాయి. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ పేరుతో, మాయావతికి మద్దతు ఇస్తున్న జాతవ్ ఓటర్లు కూడా సమాజ్ వాదీ పార్టీకి మద్దతు ఇచ్చారు. బీఎస్పీతో పోరాడలేమని భావించిన ఆయన బీజేపీని ఓడించేందుకు సమాజ్ వాదీ పార్టీకి మిత్రపక్షంగా మారారు.ఫైజాబాద్‌లో దళితులు 26 శాతం, ముస్లింలు 14 శాతం, కుర్మీలు 12 శాతం, బ్రాహ్మణులు 12 శాతం, యాదవులు కూడా 12 శాతం ఉన్నారు. బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్ ఠాకూర్ వర్గానికి చెందినవారు. 2014, 2019 సంవత్సరాల్లో ఆయన ఇక్కడి నుంచి ఎంపీగా కూడా ఉన్నారు. అయితే ఈసారి చాలా వ్యతిరేకత వచ్చింది. అభ్యర్థిని మార్చాలని పార్టీ వర్గాలు డిమాండ్ చేశాయి. కానీ అది జరగలేదు. అయోధ్యలో ఆలయ నిర్మాణం తర్వాత చాలా అభివృద్ధి పనులు జరిగాయి. అయితే భూసేకరణపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పరిహారం అందక మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సామాజిక సమీకరణాలు, బీజేపీ అభ్యర్థి వ్యతిరేకత రామ్ లల్లా ఇంట్లో సమాజ్ వాదీ పార్టీ జెండాను ఎగురవేసింది

## యంగెస్ట్ ఎంపీలు...

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల్లో కొత్తతరం పార్లమెంటులో అడుగుపెట్టనుంది. ఏకంగా 25 యేళ్ల వయసు కలిగిని నలుగురు యువ ఎంపీలు ఈసారి ఎన్నికయ్యారు. ఆ నలుగురు ఎంపీలు పార్లమెంటు దిగువ సభకు ఎన్నికయ్యారు. నలుగురు ఎంపీల్లో ముగ్గురు యువతులు కావడం మరోవిశేషం. వీరిలో పుష్పేంద్ర సరోజ్, ప్రియా సరోజ్.. సమాజ్‌వాదీ పార్టీ నుంచి గెలుపొందగా, శాంభవి చౌదరీ, సంజన జాతవ్.. లోక్‌జనశక్తి, కాంగ్రెస్ పార్టీల నుంచి విజయం సాధించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 726 మంది మహిళలు పోటీ చేయగా.. వారిలో 78 మంది ఎన్నికయ్యారు. ఎంపీలలో 11.7% మంది మహిళలు ఉన్నారు.

శాంభవి చౌదరీ

శాంభవి చౌదరీ.. ఆమె బీహార్‌లోని నితీశ్ కుమార్ క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్న అశోక్ చౌదరీ కుమార్తె. సమస్తిపుర్ నియోజకవర్గం నుంచి శాంభవి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి సన్నీ హజారీపై విజయం సాధించారు. సన్నీ హజారీ ఏఆ(జ) మంత్రి మహేశ్వర్ హజారీ కుమారుడు.

సంజన జాతవ్

సంజన జాతవ్.. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఈ పాతికేళ్ల యువతి బీజేపీ అభ్యర్థి రామ్‌స్వరూప్ కోహ్లీపై 51,983 ఓట్ల తేడాతో గెలుపొందింది. ఆమె 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి బీజేపీ అభ్యర్థి రమేశ్ ఖేడీ చేతిలో కేవలం 409 ఓట్ల తేడాతో ఓడిపోయింది. సంజన రాజస్థాన్ పోలీసు కానిస్టేబుల్ కప్తాన్ సింగ్‌ను వివాహం చేసుకుంది. కష్టపడి పనిచేసే వారు ఎప్పటికైనా విజయం సాధిస్తారు. కాంగ్రెస్ పార్టీ నాకు ఊహించిన దానికంటే ఎక్కువ ఇచ్చింది. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, సచిన్ పైలట్, అశోక్ గహ్లోట్ నాకు స్ఫూర్తి అని మీడియాతో అన్నారు. ఆరోగ్యం, నిరుద్యోగం, నీటి సమస్యలను పరిష్కరించేందుకు పోరాడతానని ఆమె పేర్కొంది.

పుష్పేంద్ర సరోజ్

పుష్పేంద్ర సరోజ్.. క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్ నుంచి అకౌంటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. తాజా ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ తరపున కౌషాంబి పార్లమెంటరీ సీటు నుంచి పోటీ చేసి బీజేపీ తరపున రెండు సార్లు ఎంపీగా గెలిచిన వినోద్ కుమార్ సోన్కర్‌పై లక్ష మెజారిటీతో విజయం సాధించాడు. దీంతో లోక్‌సభకు ఎన్నికైన అతిపిన్న వయస్కుడిగా నిలిచాడు. అయిదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన యూపీ మాజీ మంత్రి ఇంద్రజిత్ సరోజ్ కుమారుడే ఈ పుష్పేంద్ర.ప్రియా సరోజ్

## ప్లాన్ బీలో బీజేపీ....

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఎన్డీఏ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమైంది. ఎన్‌డీఏ పక్ష నేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక ఎన్నికల ఫలితాలు చూస్తే బీజేపీ 344 స్థానాలతో అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఇండియా కూటమికి 244 స్థానాలు వచ్చినా.. ఆ కూటమిలో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ 99 దగ్గరే ఆగిపోయింది. ఎన్డీ కూటమి ఏర్పాటు ఖాయమైంది. జూన్ 8 లేదా 9వ తేదీల్లో మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు.ఇదిలా ఉంటే ఎన్‌డీఏ కూటమిలో జేడీయూ, టీడీపీ కీలకంగా మారాయి. టీడీపీకి 16 ఎంపీ స్థానాలు ఉండగా, జేడీయూకు 12 ఎంపీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ తర్వాత ఎక్కువ సీట్లు ఉన్న పార్టీలు ఈ రెండే. దీంతో కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో ఈ రెండే కీలకంగా మారాయి. దీంతో బీజేపీ సర్కార్ ఇక ఈ ఐదేళ్లు ఏకపక్ష నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు.

బీజేపీ ఎజెండీ తాత్కాలికంగా అటకెక్కినట్లేఇదిలా ఉంటే?బీజేపీ ఎన్డీఏ కూటమిలో కీలకంగా మారిన టీడీపీ, జేడీయూను నమ్మడం లేదు. ప్రస్తుతం మద్దతు ఇస్తున్నా.. గతంలో ఈ రెండు పార్టీలు బీజేపీని మధ్యలో వీడినవే. ప్రత్యేక ప్యాకేజీ తీసుకుని.. చివరకు ప్రత్యేక హోదా ఇవ్వలేదని 2018లో టీడీపీ ఎన్‌డీఏ కూటమి నుంచి బయటకు వచ్చింది. ఇక జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ కూడా వివిధ కారణాలతో ఇప్పటి వరకు రెండుసార్లు ఎన్‌డీఏ నుంచి బయటకు వెళ్లి తిరిగి వచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఈ ఇద్దరు నేతలను పూర్తిగా నమ్మడం లేదు.మరోవైప కాంగ్రెస్, ఆర్జేడీ, శివసేన ఠాక్రే వర్గం, టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ అధినేత నితీశ్‌కుమార్‌తో సంప్రదింపులు జరుపుతున్నాయి. అదే జరిగితే 28 సీట్లు ఎన్డీఏ కోల్పోతుంది. దీంతో మోదీ సర్కార్ మ్యాజిక్ ఫిగర్‌కు 17 సీట్లు తగ్గుతాయి. దీంతో సంక్షోభంలో పడుతుంది.చంద్రబాబు, నితీశ్‌పై నమ్మకం లేని బీజేపీ.. ప్లాన్ బీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సిక్కింలోని ఎస్‌కేఎన్ పార్టీ మద్దతు కూడగట్టింది.

దీంతో ఎన్‌డీఏ బలం 299కు పెరిగింది. మరోవైపు మహారాష్ట్రలోని ఉద్ధవ్‌ఠాక్రే నేతృత్వంలోని శివసేనతో పాత దోస్తాని పునరుద్ధరణ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇక ఏపీలో నాలుగు ఎంపీ స్థానాలు ఉన్న వైసీపీ పార్టీని కూడా మచ్చిక చేసుకునే పనిలో కమలనాథులు ఉన్నారుమరోవైపు ఈ లోక్‌సభ ఎన్నికల్లో 50 మంది ఇతరులు ఎంపీలుగా గెలిచారు. వీరితో కూడా బీజేపీ నేతలు సంప్రదింపులు మొదలు పెట్టారు. జేడీయూ, టీడీపీ ఎన్‌డీఏను వీడినా నష్టం జరుగకుండా వ్యూహరచన చేస్తున్నారు. ఈ క్రమంలో 50 మంది ఇతరుల్లో ఇప్పటికే 20 మంది బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. తద్వారా మోదీ, ప్రభుత్వంతో టీడీపీ, జేడీయూ డామినేషన్ తగ్గించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఏపీ ఫైబర్ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

**విజయవాడ** విజయవాడలోని ఏపీ ఫైబర్ ఆఫీస్ ని విజయవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏపీ ఫైబర్ ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరినీ బయటకు పంపించివూసారు. రాష్ట్రంలో తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో, ఏపీ ఫైబర్ ఆఫీస్ ని విజయవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

## అయోధ్య ప్రజలు... రాముడ్ని, మోడీని మోసం చేశారు

**లక్నో** బీజేపీ యూపీ ఓటర్లు ఊహించని షాక్ ఇచ్చారు. ఏకంగా రామ మందిరం ఉన్న ఫైజాబాద్‌లోనే బీజేపీ అభ్యర్థి ఓడిపోవడం ఆ పార్టీనే కాదు అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎందుకిలా జరిగిందని ఇప్పటికే హైకమాండ్ రివ్యూ చేసుకుంటోంది. కానీ బీజేపీ యూపీలో ప్రభంజనం సృష్టిస్తుందని బలంగా నమ్మని వాళ్లంతా వరుస పెట్టి పోస్ట్‌లు పెడుతున్నారు. హిందువులే హిందువులను వెన్నుపోటు పొడిచారంటూ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే హిందీ రామాయణ్ సీరియల్‌లో లక్ష్మణుడిగా నటించిన సునీల్ లహిరి స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తనకు నిరాశ కలిగించాలని అసహనం వ్యక్తం చేశారు. ఓటింగ్ చాలా తక్కువగా నమోదవడంపైనా ఆవేదన చెందారు. సంకీర్ణ ప్రభుత్వం వస్తే ఐదేళ్ల పాటు వాళ్లు అది ఉంటుందా అన్న అనుమానం వ్యక్తం చేశారు. అయోధ్య ప్రజల్ని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో సీతను అనుమానించి అవమానించారని, నిజమైన రాజుకి వెన్నుపోటు పొడవడం అయోధ్య ప్రజలకు అలవాటే అంటూ ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. "లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నాకెంతో నిరాశ కలిగించాయి. ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదైంది. దయచేసి ఓటు వేయాలని నేను చాలా సార్లు రిక్వెస్ట్ చేశాను. కానీ ఎవరూ నా మాట పట్టించుకోలేదు. ఒకవేళ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైతే ఐదేళ్ల పాటు ఉంటుందన్న గ్యారెంటీ లేదు. అప్పట్లో సీతమ్మ వారి శీలాన్ని అయోధ్య ప్రజలు శంకించారు. నిజమైన రాజుకి వెన్నుపోటు పొడవడం ఇక్కడి వాళ్లకు అలవాటే. అయోధ్య ప్రజలకు నా సెల్యూట్. మీరు సీతమ్మవారినే అవమానించారు. ఇక టెంట్‌లో ఉన్న రాముడికి గుడి కట్టిన వాళ్లకి ద్రోహం చేయడంలో వింతేముంది. ఇకపై ఎవరూ మిమ్మల్ని ఉపేక్షించరు"తనకు ఎంతో ఇష్టమైన నటులు కంగనా రనౌత్, అరుణ్ గోవిల్ ఈ ఎన్నికల్లో గెలవడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇద్దరికీ అభినందనలు తెలిపారు. అరుణ్ గోవిల్ రామాయణ్ సీరియల్‌లో రాముడిగా నటించారు. లక్ష్మణుడిగా సునీల్ లహిరి కనిపించారు. ఫైజాబాద్‌లో బీజేపీ తరపున విశ్వదీప్ సింగ్ బరిలోకి దిగారు. ఆయనపై ఎస్‌పీ అభ్యర్థి అక్షయ యాదవ్ 89 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు

## కొంత మందికి నో అపాయింట్ మెంట్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇప్పటికే అధికార మార్పిడికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. చాలా మంది అధికారులు చంద్రబాబుతో సమావేశమై శుభాకాంక్షలు చెబుతున్నారు. ఫలితాలు వచ్చిన రోజునే సీఎస్ జవహర్ రెడ్డి టీడీపీ అధినేతతో సమావేశమయ్యారు. మర్యాదకపూర్వకంగా సమావేశమై ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఇదే క్రమంలో చంద్రబాబును కలిసేందుకు ప్రయత్నించిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్‌లకు చంద్రబాబు షాక్ ఇచ్చారని సోషల్ మీడియాలో ఓ మెసేజ్ చక్కర్లు కొడుతోంది. పీఎస్ఆర్ ఆంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి తనను కలిసేందుకు ప్రయత్నించగా చంద్రబాబు నిరాకరించారని చెబుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వీళ్లిద్దరు టార్గెటెడ్‌గా టీడీపీ లీడర్లను ఇబ్బంది పెట్టారని ఎప్పటి నుంచో తెలుగుదేశం నేతలు ఆరోపిస్తూ వచ్చారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఈ ఉదయం చంద్రబాబును కలిసేందుకు ఉండవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లిన పీఎస్ఆర్ ఆంజనేయులకు ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైంది. ఆయన కారును పోలీసులు ఆపేశారు. చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చానని చెప్పుకున్నప్పటికీ వినలేదు. కలిసేందుకు అనుమతి లేదని కారును వెనక్కి పంపేశారు. దీంతో ఆంజనేయులు అక్కడి నుంచి వచ్చేశారు. మరో అధికారి కొల్లి రఘురామిరెడ్డి పరిస్థితి ఇలానే ఉంది. చంద్రబాబును కలవాలని అపాయింట్‌మెంట్ కోసం అధికారులకు ఫోన్ చేశారు. కలిసేందుకు పర్మిషన్ లేదని అపాయింట్మెంట్ ఇచ్చేందుకు ఉన్నతాధికారులు నిరాకరించారని సమాచారం. ఒకే రోజు ఇద్దరు అధికారులకు ఇలాంటి పరిస్థితి ఎదురవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ కూడా చంద్రబాబును కలిసేందుకు యత్నించారు. ఆయనకి కూడా అపాయింట్మెంట్ దొరకలేదు. చంద్రబాబు నివాసంలోకి ప్రవేశిస్తున్న కారును అధికారులు అడ్డుకొని వెనక్కి పంపించారు. ఎన్నికల తర్వాత ఆయన విదేశాలకు వెళ్లేందుకు అనుమతి తీసుకున్నారు. ప్రభుత్వం మారడతంతో ఆ అనుమతి రద్దు అయినట్టు చెబుతున్నారు. ఇప్పుడు చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసేందుకు వెళ్లిన ఆయను నిరాశే ఎదురైంది. చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో ఈయన కీలకంగా వ్యవహరించారు. అందుకే ఆంజనేయులు, రఘురామిరెడ్డి మాదిరిగానే కలిసేందుకు చంద్రబాబు విముఖత చూపించారు. సంజయ్, ఆంజనేయులు, రఘురామిరెడ్డి ఇద్దరు కూడా జగన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉండే ఆంజనేయులు ప్రతిపక్షాలను అణచివేయడానికి ఎత్తులు వేశారని టీడీపీసహా ఇతర పార్టీలు ఎప్పటి నుంచో ఆరోపణలు చేస్తున్నాయి. ఎన్నికల సమయంలో కూడా దీన్ని కొనసాగించారని చెప్పుకుంటున్నారు. చివరకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకున్నప్పటికీ ఆయన చేష్టలు ఆగలేదని అంటున్నారు. ఆయన్ని ఐబీ చీఫ్‌గా తప్పించినప్పటికీ వైసీపీకి సహాయం చేశారని ఆరోపించారు టీడీపీ నేతలు. కొల్లి రఘురామిరెడ్డి చర్యలు మరింత దారుణంగా ఉన్నాయని చంద్రబాబే స్వయంగా అప్పట్లో చెప్పారు. ఐటీ చీఫ్‌గా ఉండే కొల్లి రఘురామిరెడ్డి టీడీపీ నేతలే టార్గెట్‌గా పని చేశారని అంటారు. చంద్రబాబును కూడా ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని రాత్రికి రాత్రే నంద్యాల నుంచి రోడ్డు మార్గంలో అమరావతి తీసుకొచ్చారని గుర్తు చేస్తారు టీడీపీ నేతలు. అనేక సందర్భంగా ఆయన పక్షపాత ధోరణి వెలుగులోకి వచ్చిందని చెబుతున్నారు. జగన అండ చూసుకొని అప్పట్లో రెచ్చిపోయిన ఈ ఇద్దరు అధికారులు ఇప్పుడు అపాయింట్మెంట్ అడిగితే చంద్రబాబు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. అందుకే చంద్రబాబు నిరాకరించి ఉంటారని పేర్కొంటున్నారు. ఇలాంటి వైఖరి గతంలో చంద్రబాబులో ఉండేది కాదని కానీ కార్యకర్తలు పడిన ఇబ్బందులు చూసే ఇది అలవర్చుకుని ఉంటారని అంటున్నారు.

## విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్



**సి.బెళగల్** సి .బెళగల్ మండల పరిధిలోని కంబదహాల్ , సి.బెళగల్ గ్రామాలలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ తనిఖీ చేశారు. అనంతరం డీలర్లతో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని తెలిపారు.వ్యవసాయాధికారి ప్రత్తి, కందులు ,సజ్జ మరియు మిరప విత్తనాలను పరిశీలించారు. రైతులకు ఖచ్చితంగా రసీదు,బిల్లు ఇవ్వాలని తెలిపారు. ఎమ్మార్పీ రేట్ల కంటే అధికంగా అమ్మితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా కంబదహాల్ లోశివ సాయి వీరలింగేశ్వర ట్రేడర్స్ ,శ్రీ వెంకట శివ ట్రేడర్స్ నందు ప్రత్తి బి.టి లో హెచ్.టి పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఈ పరీక్షల్లో నెగటివ్ రావడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపిఈఓ వెంకటేశ్వర్లు ,డీలర్లు పాల్గొన్నారు

# ఏపీలో ధ్వంసం..విధ్వంసం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయింది. కొన్ని రోజుల్లోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. అయితే గెలిచిన ఉత్సాహంలో కొందరు టీడీపీ కార్యకర్తలు వీరంగం సృష్టిస్తున్నారు. వైసీపీ బలంగా ఉన్న చోట్ల తమకు ఓట్లు వేయలేదని దాడులు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. టీడీపీ, జనసేన కార్యకర్తలు కత్తులు, కొడవళ్లతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఇళ్లలో దూరి దాడులకు తెగబడుతున్నారని వైసీపీ అధికారిక ట్విట్టర్‌లో వీడియోలు పోస్టు చేసింది. వెనుకబడిన వర్గాలపై టీడీపీ, జనసేన నేతలు దాడులకు దిగుతున్నారన్న విమర్శించింది. రేషన్ వాహనాలు ధ్వంసం చేస్తున్నారు... ప్రశ్నించిన వారిని చంపేందుకు కూడా వెనకాడటం లేదని వైసీపీ ఆరోపించింది. తమ పార్టీకి భారీ మెజార్టీ వచ్చిందన్న పొగరో... లేక.. పవర్ చేతిలో ఉంటే.. తమను ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమానో కానీ... విచక్షణ మరిచి ఉన్మాదుల్లా మారి పేదలపై దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తింది. ఒకటి కాదు, రెండు కాదు... ఏపీ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి కడప జిల్లా పులివెందులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త.. ఆదిశేషు ఇంట్లోకి మారణాయుధాలతో ఆకతాయిలు చొరబడ్డాయి. ఇంట్లో ఉన్న మహిళలను బయటకు పంపి... ఆదిశేషుపై కత్తులతో దాడి చేశారు. భయానక వాతావరణం సృష్టించారంటూ.. సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో... ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు కత్తులతో ఇంట్లోకి వెళ్లారు. ఆ ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళలను... బయటకు పంపారు. ఆ తర్వాత.. ఇంట్లో ఉన్న వ్యక్తిపై దాడికి తెగబడ్డారు. ఇది టీడీపీ గూండాల పనే అని బాధితులు అంటున్నారు.తిరుపతి జిల్లా చంద్రగిరిలోనూ ఎన్నికల్లో గెలవగానే... వైఎస్ఆర్‌సీపీ నాయకులపై దాడులకు దిగుతున్నారని గ్రామస్తులు చెప్తున్నారు. చంద్రగిరి మండలం ఐతేపల్లి సమీపంలోని ఓ దాబా దగ్గర వైసీపీ నాయకుడు, చంద్రగిరి పట్టణ వార్డు మెంబర్ వంశీపై... టీడీపీ నాయకులు మన్సూర్, చంద్రశేఖర్, ప్రసాద్‌కుమార్ రాజు, లోకేష్‌తోపాటు పలువరు దాడి చేశారని సమాచారం. చంద్రగిరి దాసరి వీధి సమీపంలో మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు మస్తాన్‌పై కూడా టీడీపీ నాయకులు... కత్తులతో దాడి చేసేందుకు ప్రయత్నించారని తెలుస్తోంది.కళ్యాణదుర్గంలోనూ వైఎస్ఆర్‌సీపీ నేత ఉమామహేశ్వర నాయుడు ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడి చేశారని సమాచారం. ఆయన కారును ధ్వంసం చేసి... ఇంటిపైకి టీడీపీ గూండాలు రాళ్లు రువ్వినట్టు తెలుస్తోంది. ఏలూరు జిల్లా చింతలపూడి గ్రామంలో వృద్ధురాలిపై దాడి చేశారట. వృద్ధురాలిని కొట్టి... ట్రాక్టర్ కిందకి తోసేశారని వైసీపీ ఓ వీడియో పోస్టు చేసింది. ఏలూరు జిల్లా పెదవేగి మండలం గార్లమడుగు పరిధిలోని సూర్యారావుపేటకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ యలమంచిలి ప్రవీణ్‌కు టీడీపీ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రవీణ్‌కు నివాళులర్పించి... వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు వైసీపీ నేతల అబ్బయ్య చౌదరి. ప్రవీణ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వ ఆస్తులను కూడా టీడీపీ, జనసేన శ్రేణులు ధ్వంసం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బియ్యం పంపిణీ చేసే వాహనాలు ఎక్కడ కనిపిస్తే అక్కడ ధ్వంసం చేస్తున్నారట. ప్రభుత్వ భవనాలు ముందున్న శిలాఫలకాలు, గ్రామాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలను కూడా పగలగొడుతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. టీడీపీ-జనసేన శ్రేణుల దాడులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## క్రీడాకారులకు వాలీబాలుల బహుకరణ

- ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట** కోదాడలో ఉచితంగా జిల్లా బాలురు ఉన్నత పాఠశాలలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్ ఆదాం రెండు వాలీబాల్ ల్లు బహూకరించారు. విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని, క్రీడాకారులు ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విశిక్షణ శిబిరం ద్రోహదపడుతుందని ప్రతి ఒక్కరు ఈ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా తప్పనిసరిగా తన వంతు కృషి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మై హోమ్అసిస్టెంట్ మేనేజర్ చెరుకు అశోక్,మంద శ్రీనివాసరావు, రామిశెట్టి రంగారావు,న్యాయవాది ఈదుల కృష్ణయ్య, అలెక్స్, పాముల భాస్కర్, నాయుడు, , చీముల వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు

## యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో క్యాన్సర్‌కు అరుదైన చికిత్స

**ఖమ్మం** హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ కు అరుదైన చికిత్స చేసినట్లు ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్ , రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు . ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది బాబుకు చేసిన అరుదైన చికిత్స గురించి వివరించారు . ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన షేక్ అబ్దుల్ ఇషాక్ అనే ఏడాది బాబుకి కడుపు నొప్పి, బరువు పెరగకపోవడం , విరేచనం కాకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుండడంతో అతని తల్లిదండ్రులు పలు హాస్పిటళ్లకు తిరిగి చివరకు తమ వద్దకు వచ్చారన్నారు . బాబుకు పరీక్షలు నిర్వహించగా కడుపులో 2.5 కేజీల కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనితో బయాప్సి చేయగా క్యాన్సర్ అని తేలిందన్నారు . కాంప్ర హెన్సివ్ క్యాన్సర్ కేర్ విత్ పర్సనలైజ్డ్ ట్రీట్మెంట్ లో భాగంగా కీమో థెరపీ చేసి కణితి ని కరిగించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సహాయంతో బ్లాడర్ వాల్ తో కణితి ని రిమూవ్ చేసినట్లు తెలిపారు . అదే విధంగా యూరిన్ , మోషన్ కెళ్లే నరాలను ప్రిజర్వ్ చేసి సర్జరీ చేయడంతో రోగి కొలుకున్నట్లు తెలిపారు . రెండు రోజుల్లో నే డిస్చార్జి చేశామన్నారు. ఇప్పుడు బాబు నార్మల్ గానే యూరిన్ కెళ్తున్నాడని , ఇబ్బంది లేదని తెలిపారు. ఎటువంటి క్యాన్సర్ కైనా యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ లో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు . ముందుగా నే క్యాన్సర్ ను గుర్తించడం ద్వారా అడ్వాన్స్ టెక్నాలజీ వైద్యం ద్వారా తగ్గించవచ్చని తెలిపారు . ఉన్నతమైన వైద్యం ఇప్పుడు తమ హాస్పిటల్ లో అందుతోందన్నారు . ఈ సమావేశంలో రోగి తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## టీబీ నివారణకు టీకాపై అధ్యయనం




**జయశంకర్ భూపాలపల్లి :** పెద్దలలో టీ బీ నివారణకు బీసీజీ టీకాపై అధ్యయనం జరుగుతున్నట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు.గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో అడల్ట్ టీబి వ్యాక్సినేషన్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయనపాల్గొని మాట్లాడారు. 2025నాటికి మన దేశంలో క్షయ వ్యాధి ని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు 18సంవత్సరాలు పై బడిన వారందరికీ క్షయవ్యాధి నివారణ టీకాలు వేయాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

18సంవత్సరాలు పై బడిన వ్యక్తులు, గత 5సంవత్సరాల్లో క్షయ బారిన పడిన వారు, వారి కుటుంబ సభ్యులు, పొగ తాగిన వారు, 60సంవత్సరాలకుపై బడిన వారు, హెచ్ ఐ వీ, మధు మేహ వ్యాధి గ్రస్తులు, శారీరకంగా, బలహీనంగా ఉన్న వారు ఈ వ్యాక్సిన్ తీసుకోవడానికి అర్హులు అని చెప్పారు. ఈ టీకాల ద్వారా ఎలాంటి దుష్ఫలితాలు ఉండవన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఈ టీకా ని మొదటగా రంగారెడ్డి జిల్లాలో అమలు చేయనున్నారన్నారు. బీ సీ జీ వ్యాక్సిన్ అధ్యయన కార్యక్రమం(పైలట్ ప్రాజెక్ట్) కోసం తెలంగాణ రాష్ట్రంలో 17 జిల్లాలని ఎంపిక చేయగా అందులోభూపాలపల్లి జిల్లా ఒకటన్నారు. ఇందుకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం పీహెచ్ సీ, బస్తీ దవాఖాన,పల్లె దవాఖాన వైద్యులకు,సూపర్ వైజర్ లకు శిక్షణ ఇచ్చినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్లు హెచ్ ఓ కన్సల్టెంట్ ఎన్ఈపిటి"శ్రీగణ,డా "ప్రశాంత్, "బిందు భార్గవి స్టేట్ ఎన్ఈపిటి పి ఓ, డా"పనిందర్, డిప్యూటీ డిఎంహెచ్వో డా"కొమురయ్య , పిఓ డా"ఉమాదేవి, డా "ప్రమోద్, ఎంఎలు, ఎమ్మెల్యే హెచ్ పిలు,సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై తనిఖీలు!

- మేడిగడ్డ , అన్నారం సుందిళ్ల బ్యారేజ్ లపై ప్రత్యేక అధ్యయనం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ కు 50కు పైగా ఫిర్యాదులు
- నేడు రాష్ట్రానికి జస్టిస్ పీయూష్ ఘోష్
- 7, 8 తేదీల్లో అన్నారం, సుందిళ్ల పరిశీలన
- రేపు కడెం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో మంత్రి ఉత్తమ్ పర్యటన
- మేడిగడ్డలో నేడు 16, 17 గేట్లు ఎత్తేందుకు కసరత్తు

**హైదరాబాద్** కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ గురువారం హైదరాబాద్‌కు రానున్నారు. 7న అన్నారం, 8న సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించనున్నారు. ఈనెల 10వ తేదీలోపు బ్యారేజీలకు మరమ్మతులు/పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరిన విషయం విదితమే. నిపుణుల కమిటీ కూడా ఇప్పటికే బ్యారేజీలను పరిశీలించింది. పనులు ఎంత వరకూ చేపట్టారన్న విషయాన్ని తెలుసుకోవడానికి పీసీ ఘోష్ క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు.మరోవైపు కడెం ప్రాజెక్టుతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పరిశీలించనున్నారు.కడెం ప్రాజెక్టులో మరమ్మతులకు ప్రభుత్వం రూ.3.81 కోట్లను కేటాయించగా... ఆ నిధులతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనులను మంత్రి ఉత్తమ్ పరిశీలించి, తగిన ఆదేశాలు ఇవ్వనున్నారు. ఆ తర్వాత సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలనూ పరిశీలించనున్నారు. కాగా, మేడిగడ్డ బ్యారేజీలో 16, 17వ నంబర్ గేట్లను బలవంతంగా ఎత్తే ప్రక్రియ గురువారం చేపట్టనున్నారు. ఈ మేరకు ఈఎన్‌సీ(జనరల్) గుమ్మడి అనిల్‌కుమార్‌తో పాటు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో) ఓరుగంటి మోహన్‌కుమార్ మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు.

జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌కు 54 ఫిర్యాదులు అందాయి. గత మే 31వ తేదీలోగా కమిషన్ కార్యాలయానికి నోటరీ ద్వారా అఫిడవిట్ రూపంలో ఫిర్యాదు చేయాలని కమిషన్ తరఫున నీటిపారుదల శాఖ బహిరంగ ప్రకటన ఇచ్చింది. గడువు పూర్తయిన తర్వాత ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని లెక్క తీయగా... 54 దాకా వచ్చినట్లు తేలింది. కాగా, బ్యారేజీల నిర్మాణంలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన అధికారులు, ఇంజనీర్లు, మాజీ ప్రజాప్రతినిధులకు రెండో వారం లేదా మూడో వారంలో కమిషన్ నోటీసులు ఇచ్చే అవకాశాలున్నట్లు తెలిసింది.

## బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ కాయితి సమ్మయ్య



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బోయిన్ పేట్ లోని ప్రాథమిక పాఠశాల పరిధిలో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని 6వ వార్డు కౌన్సిలర్ కాయితి సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

అనంతరం పాఠశాలలో సమావేశాన్ని నిర్వహించి బడిబాటలో చేపట్టవలసిన అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా బోయిన్ పేటలో ఇంటింటికి తిరిగి మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి అంజలి, ఉపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్, మెప్మా మెంబర్ ప్రేమలత, మహిళా సంఘం నాయకురాలు అట్టెం సుధా లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కంప్లీట్ హోమ్ లోన్'ని ప్రారంభించిన ఎల్ అండ్ టి ఫైనాన్స్

**హైదరాబాద్ :** ప్రముఖ రిటైల్ ఫైనాన్షియర్‌లలో ఒకటైన ఎల్అండ్‌టి ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్‌టిఎఫ్), హైదరాబాద్ కస్టమర్‌లు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికి అవసరమైన అన్ని హంగులతో 'ది కంప్లీట్ హోమ్ లోన్'ని ప్రారంభించింది.

'ది కంప్లీట్ హోమ్ లోన్' డిజిటలైజ్డ్ ప్రాసెస్ ద్వారా డెడికేటెడ్ రిలేషన్‌షిప్ మేనేజర్‌తో అందించబడుతుంది మరియు హోమ్ డెకర్ ఫైనాన్స్ ఎంపికతో వస్తుంది.సౌకర్యవంతమైన నివాస స్థలం కోసం అవసరమైన గృహోపకరణాలను కొనుగోలు చేయడంలో సౌలభ్యం మరియు సౌకర్యాన్ని అందించడం హోమ్ డెకర్ ఫైనాన్స్ లక్ష్యం. డిజిటలైజ్డ్ ప్రాసెస్ సాంకేతిక జోక్యంతో లోన్ పొందే ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. మరియు డెడికేటెడ్ రిలేషన్‌షిప్ మేనేజర్ రుణ ప్రక్రియ అంతటా కస్టమర్‌కు సంప్రదింపుల పాయింట్‌గా పనిచేసి, సున్నితమైన మరియు సంతృప్తికరమైన అనుభవాన్ని అందిస్తుంది.

ఈ సందర్భంగా ఎల్‌టిఎఫ్‌లో అర్బన్ ఫైనాన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సంజయ్ గార్యాలీ మాట్లాడుతూ, "హైదరాబాద్ మాకు కీలకమైన మార్కెట్, మరియు 'ది కంప్లీట్ హోమ్ లోన్' ప్రారంభించడం ద్వారా, మేము ప్రధానంగా కొత్త గృహాలను కొనుగోలు చేసేవారిని లక్ష్యంగా చేసుకున్నాము. నిర్మాణంలో ఉన్న మరియు సిద్ధంగా ఉన్న ఆస్తులకు రుణాలు. వినియోగదారుల ప్రవర్తనను అర్థం చేసుకోవడం ద్వారా, కస్టమర్‌లకు సమగ్ర పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో పరిశోధన-ఆధారిత ప్రతిపాదన 'ది కంప్లీట్ హోమ్ లోన్'ను అందించడానికి మేము గర్విస్తున్నాము.

## డబుల్ ఇస్మార్ట్ పూర్తిలో రామ్



టాలీవుడ్ నటుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రస్తుతం ఒక మంచి కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. అప్పుడెప్పుడో ఇస్మార్ట్ శంకర్‌తో హిట్ కొట్టిన రామ్‌కి మళ్లీ సరైన హిట్ పడలేదు. ఈ మధ్య బోయపాటి డైరెక్షన్‌లో వచ్చిన స్కంద కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఎ÷–లాప్‌గా నిలిచింది. ఈ సినిమా అనంతరం స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో రామ్ డబుల్ ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే వరుస ప్రాజెక్టలను లైన్‌లో పెడుతున్నాడు రామ్. ఇప్పటికే హరిశ్ హరీష్ శంకర్‌తో ఒక సినిమా చేయబోతున్న రామ్ మరోవైపు నెట్‌ప్లిక్స్‌తో కలిసి డిజిటల్ ఎంట్రీకి రెడీ అవుతున్నాడు. ఇక ఇవి కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రామ్ లైన్‌లో పెట్టబోతున్నట్లు తెలుస్తుంది.

టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్‌తో రామ్ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. హరీష్ శంకర్ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌లో బిజీగా ఉండడంతో ఈ గ్యాప్‌ను రామ్ త్రివిక్రమ్‌తో ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. రామ్ సోంత నిర్మాణ సంస్థ స్రవంతి బ్యానర్ లోనే ఈ ప్రాజెక్టు ఉంటుందని సమాచారం. త్వరలోనే ఈ విషయానికి సంబంధించిన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## విజయ్ దేవరకొండతో సాయిపల్లవి





విజయ్ దేవరకొండతో సాయిపల్లవి స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. సాయిపల్లవి సినిమాల విషయంలో వేగం పెంచింది. ప్రస్తుతం ఆమె తెలుగులో 'తండేల్' చేస్తూనే హిందీలో రెండు భారీ ప్రాజెక్టలు చేస్తోంది. అలాగే తమిళంలో 'అమరన్'లో నటిస్తోంది. అయితే ఇప్పుడామె కొత్తగా మరో కథ విన్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. దీన్ని దిల్‌రాజు నిర్మిస్తున్నారు. అందమైన ప్రేమకథతో రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం నాయికగా సాయిపల్లవిని ఖరారు చేసేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆమెతో కథా చర్చలు పూర్తయ్యాయని.. సినిమా విషయంలో ఆమె సానుకూలంగా ఉందని సమాచారం. దీన్ని వచ్చే ఏడాది సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## నేడు విడుదలవుతున్న మనమే




టాలీవుడ్ యువ కథానాయకుడు శర్వానంద్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. కెరీర్ ప్రారంభం నుంచే 'గమ్యం', 'యువసేన', 'అమ్మ చెప్పింది', 'వెన్నెల' సినిమాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్నాడు. అయితే ఈ నటుడికి ఇప్పటికి తెలుగులో బిరుదు లేదన్న విషయం తెలిసిందే. తాజాగా తన కొత్త సినిమా ఈవెంట్‌లో తన బిరుదును ప్రకటించారు మేకర్స్. శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మనమే' . ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తుండగా.. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం జూన్ 7న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్ షురూ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చిత్ర బృందం హైదరాబాద్‌లో బుధవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ వేడుకకు టాలీవుడ్ దర్శకులు మారుతి, శివ నిర్వాణ, సాయి రాజేశ్‌లతో పాటు తదితరులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై చిత్రం మంచి విజయం అందుకోవాలని ఆకాంక్షించారు.

## కొత్త ప్రాజెక్ట్ ప్రకటించిన నటుడు సిద్ధార్థ్



గతేడాది చిన్నా సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న తమిళ నటుడు సిద్ధార్థ్ తాజాగా తన కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మిస్ యూ . కలథిల్ సంతిప్పోమ్, మాప్లా సింగం చిత్రాల ఫేమ్ ఎన్. రాజశేఖర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఆషికా రంగనాథ్ కథానాయికగా నటించబోతుంది. ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను ప్రముఖ నటుడు శివ కార్తికేయన్ ఎక్స్ వేదికగా విడుదల చేశాడు. ఈ ఫోస్టర్ చూస్తే.. రైల్వే స్టేషన్ నుంచి సిద్ధార్థ్ వస్తున్నట్లు ఉంది. చాల రోజుల తరువాత ఈ ఫోస్టర్లో కొత్తగా కనిపిస్తున్నాడు. 7 మైల్స్ పర్ సెకండ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై శామ్యూల్ మాథ్యూ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. కరుణాకరన్, బాల, సాస్తిక రాజేంద్రన్ తదితరులు ఈ సినిమాల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## కాంచన-4ను అనౌన్స్ చేసిన లారెన్స్



తమిళం నుంచి వచ్చిన బ్లాక్ బస్టర్ హారర్ చిత్రాలలో కాంచన ఫ్రాంచైజీ ఒకటి. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు దర్శకుడు రాఘవ లారెన్స్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రాలు సూపర్ హిట్ అందుకున్నాయి. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో ముని, కాంచన 2, కాంచన 3 చిత్రాలు వచ్చి మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ ఫ్రాంచైజీ నుంచి కాంచన 4ను అనౌన్స్ చేశారు రాఘవ లారెన్స్. ఈ సందర్భంగా పోస్టర్‌ను కూడా విడుదల చేశాడు. ఇక రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. 2025 సమ్మర్‌లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.

## ఫణీంద్ర కొత్త చిత్రం 8 వసంతాలు




టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. యూట్యూబ్‌లో మధురం అనే షార్ట్ ఫిల్మ్ తీసి సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఈ లఘు చిత్రం యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోవడమే కాకుండా పలు అవార్డులు అందుకుంది. ఇక ఈ సినిమాతోనే టాలీవుడ్ నటి చాందిని చౌదరి ఫేమస్ అయ్యింది. అయితే ఈ సినిమా అనంతరం ఫణీంద్రా బ్రహ్మానందం కొడుకు రాజా గౌతమ్‌తో మను అనే చిత్రం తెరకెక్కించారు. క్రౌడ్ ఫండింగ్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం దాదాపు 6 సంవత్సరాల తర్వాత మరో కొత్త సినిమాతో ముందుకు రాబోతున్నాడు ఫణీ. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు' టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను శుక్రవారం ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మూవీ పోస్టర్‌లో మీరు తనని రేపు చూస్తారు అంటూ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం? అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ప్లోర్ చేయనుంది.

# విద్యాశాఖ నిబంధనలు బేఖాతరు

- దోపిడీకి ఎగబడ్డ ప్రైవేటు విద్యాసంస్థలు
- కట్టడి చేయడంలో డిఈఓ లు పూర్తిగా విఫలం
- డిప్యూటీఈవో ఎంఈఓ ల కనుసైగాలోనే ప్రైవేటు స్కూల్ అక్రమాలు
- జీరో ప్రాఫిట్ పేరుతో బుక్స్ డ్రెస్సుల అమ్మకాలలో దోపిడి
- హైదరాబాద్ డీఈవో ఇచ్చిన సర్క్యులర్ లో స్పష్టత లేదంటున్న విద్యార్థి సంఘాలు
- ప్రైవేటు స్కూల్లో యజమాన్యాలు బుక్స్ డ్రెస్సులు అమ్మడం నేరం
- దోపిడీదారులకే వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ ఉన్నతాధికారులు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు దోపిడీకి కేంద్రాలుగా మారాయి. ఒకపక్క అధిక ఫీజుల వసూళ్లతో నడ్డి విరుస్తుంటే మరోపక్క బుక్స్ డ్రెస్సులు అమ్ముతూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇదే కాకుండా మరికొన్ని స్కూళ్ల యజమాన్యాలు ముందుకు వచ్చి ఫేర్వెల్ పార్టీ, వెల్కమ్ పార్టీ, టూర్లు అంటూ వాటిని విద్యార్థులు వచ్చినా రాకున్నా ఫీజులు చెల్లించాలంటూ బహిరంగంగా వసూలు దందా ప్రారంభించారు. ఇదంతా విద్యాశాఖ అధికారులకు అనుసైగేలోనే జరుగుతుంది. ఎందుకంటే ప్రైవేట్ స్కూలు యజమాన్యాలతో విద్యాశాఖ అధికారులకు లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అందులో ఎలాంటి సందేహం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలల పునఃప్రారంభ సమయాన్ని స్కూళ్ల యజమానులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బాగా వాడుకుంటున్నారు. ఇప్పటికే ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తుండగా మరోవైపు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫారాలు, షూ, టై, డైరీ తదితర రూపాల్లో అదనంగా తల్లిదండ్రుల రక్తం పిండుతున్నారు. నిజానికి ఇవన్నీ పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలన్న నిబంధన ఎక్కడా లేదు. అయిన వారు స్కూళ్లలో ఏకంగా వీటికోసం ప్రత్యేకంగా కౌంటర్లు తెరిచి అధిక ధరలకు విక్రయిస్తుండడం గమనార్హం. ఈ అవినీతికి తోడు ఇటీవల హైదరాబాద్ డీఈవో నో ప్రాఫిట్ నో లాస్ పేరుతో బుక్కులు డ్రెస్సులు అమ్ముకోవచ్చని తెలపడంతో దొంగ చేతికి తాళాలు ఇచ్చారన్న చందసంగ ప్రైవేటు స్కూల్ యజమానులు ఇష్టారాజ్యాంగ అధిక ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. బహిరంగ మార్కెట్లో ఇవి తక్కువ ధరకు లభిస్తాయి. హైదరాబాద్ డీఈవో ఇచ్చిన ఆదేశాల మేరకు ఎక్కువ రేటుకు, తక్కువ రేటుకు అమ్ముతున్నారో ఎలా గుర్తించాలో మరి డిఈఓకే



తెలియాలి. బుక్స్, డ్రెస్సులు ఏ రేటుకు అమ్మాలి అన్న దానిపై నిబంధనలను డీఈవో ప్రకటించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎవరైనా దోపిడీ చేస్తున్నామని చెప్పుకోరు అధికారులకు ప్రజలకు వాళ్ల దోపిడీతనం తెలిసిపోతుంది. కానీ పిల్లల భవిష్యత్తు కోసం వాటిని భరిస్తున్నారు ఇదే ఆసరాగా చేసుకుని ప్రైవేటు స్కూల్ యజమానాలు నిలువు దోపిడీ చేయడానికి పూనుకుంటున్నాయి. వీటిని కట్టడి చేయడంలో డీఈవోలు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఇక్కడే కొనాలంటూ యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నాయి. ఎలీకేజీ పుస్తకాలకు సైతం రూ 5 వేల పైన వసూలు చేస్తున్నారంటే దోపిడీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇవే పుస్తకాలు బయట రూ.1,500కే లభిస్తున్నాయి. రూ.150 లేదా 200కే లభించే షూ కొన్ని పాఠశాలల్లో రెట్టింపు ధరకు అంటగడుతున్నారు. స్కూళ్లలో సామగ్రి అమ్మడం విరుద్ధం. ఒకవేళ యాజమాన్యాలు విక్రయించాలనుకుంటే సదరు స్కూల్ కు సంబంధించిన పుస్తకాలు డ్రెస్సులు లభ్యమయ్యే రెండు షాపులను ప్రత్యామ్నాయంగా చూపాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి సూచించారు. ఎక్కడ తక్కువ ధర ఉంటే అక్కడ తల్లిదండ్రులు కొనుగోలు చేస్తారని అయితే ఈ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ఏకంగా స్కూలు ప్రక్కన లేదా స్కూళ్ల లోపటనే కౌంటర్ ఏర్పాటు చేసి అమ్మకాలు చేస్తున్నారు దానికి తోడు 3000 నుండి 5000 వరకు ఫేర్వెల్ పార్టీకి టూర్లకు అంటూ ముందుగాలే వసూలు చేస్తున్నారన్నారు. కొంతమంది దుర్మార్గులు ఇలా విద్యార్థి తల్లిదండ్రులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో దోచుకుంటున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై ఆదాయపన్ను శాఖ ఎందుకు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు స్కూళ్లలో వందల కోట్ల పుస్తకాల డ్రస్సుల వ్యాపారం జరుగుతుందంటే ఎలాంటి అతిశయోక్తి లేదు వీటిపై ప్రభుత్వానికి ఎలాంటి టాక్స్ చెల్లించరు. అంతా బ్లాక్ మనీ రూపంలోనే స్కూల్ యజమాన్యాలు దోచుకోవడం విడ్డూరంగా మారింది.

ప్రైవేటు స్కూల్ యజమాన్యాల దోపిడి పై రాష్ట్ర ప్రభుత్వం, ఆదాయపన్ను శాఖ, విద్యాశాఖ దృష్టి సారిస్తే దీనిని కట్టడి చేయడం పెద్ద సమస్య కాదు. అధికారుల నిర్లక్ష్యంతోనే వీళ్ళ దోపిడీ జరుగుతుందన్న వాదనలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల దోపిడీని కట్టడి చేస్తుందో లేకుండా గత ప్రభుత్వం వలె గాలికి వదిలేస్తుందో వేచి చూడాలి.

## మాత శిశు ఆసుపత్రి రోడ్డు
# బాగుచేయండి
## రోడ్డు అవస్థలు పట్టేది ఎవరికీ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల ప్రభుత్వ మాతశిశు ఆసుపత్రి రోడ్డు గుంతలతో నరకంగా మరి ప్రయాణానికి ఇబ్బంది పడుతున్నారు. గర్భిణీలు, మహిళలు, రోగులు ఈ రోడ్డు వెంట వెల్లలంటేనే ఇబ్బందులు పడుతున్నారు.అమ్మఒడి చేరే ప్రతి ఒక్కరు ఆలోచించవలసిన ముచ్చటనవమాసాలు మోసి కనీ పెంచే మాతృ మూర్తులు ఎన్ని అవస్థలు పడుతూ మనకు జన్మనిస్తారో ప్రతి మనిషికి తెలుసు కానీ ఈ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవటం లేదు ఆ తల్లులు పడే ఆవేదన అర్థం చేసుకోవటం లేదు కలెక్టరెట్ కి వెళ్లే దారి సెంట్రల్ లైటింగ్ తో అన్ని హంగులు ఉన్న రోడ్డు వేస్తారు రోగులు, పట్టణ ప్రజలు,ఎప్పుడు ప్రయాణించే వైద్య కళాశాలకు మంచి రోడ్డు వేస్తారు. కానీ మనకు జన్మనిచ్చే తల్లులు ఎలా పోతే ఏంటి అన్నంటే వదిలేసారు రోడ్డును.జగిత్యాల మత శిశు దవాఖాన జిల్లాలో పెట్టింది పేరు కానీ,వెళ్లే దారి మాత్రం పెద్ద పెద్ద గుంతలు ఒక చిన్న వాన పడితే ఇక అంతే సంగతి. రాత్రి అయితే రోడ్డుకు ఇరువైపులా ఆర్టీసీ బస్ లు నిలిపి కనీసం అంబులెన్స్ పోయే దారికూడా లేకుండా చేస్తున్నారు. ఇక రోడ్డును%శీ%డి దవాఖానకు పోయి వచ్చే ఆడవాళ్లు రాత్రి అయితేచీకటి, ఇరుకు రోడ్డుపై ఎవరు ఎలా వస్తారో ఏ వాహనం ఎక్కడ గుద్దివెల్లిపోతారో అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నడక సాగిస్తున్నారు.ప్రభుత్వ దావాఖానకు వెళ్లే రోడ్డును బాగు చేయడానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని పట్టణ వసూలు,రోగులు కోరుతున్నారు.

# వేళాపాళా లేని కరెంట్ కోతలు

## -నానా తంటాలు పడుతున్న జనం

- కరెంటు కోత లేదంటున్న సీఎం రేవంత్
- కరెంటు కోతలు పెడుతున్న అధికారులు
- నిత్యం కరెంటు కోతలతో తికమక పడుతున్న ప్రజలు
- సీఎం మాటలకు అధికారుల చేతులకు పొంతన లేదు
- కావాలని కరెంటు కోతలా.? లేక వాస్తవంగా కరెంటు కష్టాలా.?



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ లో విధిస్తున్న అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు.ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు కరెంటు ఎప్పుడు ఉంటుందో,ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.గత కొన్ని రోజులుగా జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 40 డిగ్రీలకు పైగా సెల్సియస్ కు పైగా ఉష్ణోగ్రతలు నమోదౌతున్నాయి.వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది.వడగాల్పులు వీస్తున్నాయి.అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దు, ఇంటి పట్టునే ఉండండి, బయటకు వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోండి అంటూ ప్రతినిత్యం వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తుండగా ప్రజలు ఇండ్లలో కూడా ఉండలేని విధంగా కరెంటు కోతలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉంటున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండడం, గంటల పాటు విద్యుత్ అధికారులకు ఫోన్లు చేసినా అసలు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు.దీనికి తోడు అకాల వర్షాలు,గాలులతో పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దానికి తోడు అధికారులకు ఫిర్యాదు చేద్దామంటే ఏఈ నుంచి డి ఈ వరకు అసలు ఫోన్ ఎత్తరు కావాలని ఫోన్ బిజీ టోన్ ల పెట్టడం వాళ్ళ బాధ్యత రాహిత్యానికి నిదర్శనంగా మారింది. విద్యుత్ శాఖలో అధికారులు మాత్రం తీవ్ర బాధ్యతారాహిత్యం గా విధులు నిర్వహిస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేకుండా పోయింది.

### స్పందించని అధికారులు..?

ప్రస్తుతవేసవిలో జీహెచ్ఎంసీ పరిధిలో తరచుగా విద్యుత్ కోతలు ఉంటుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వీఐపీలు, సంపన్నులు ఉండే ప్రాంతాలలో ఒకవేళ ఏదేని సాంకేతిక కారణాలతో సరఫరా నిలిచిపోతే వెంటనే పునరుద్ధరిస్తున్న అధికారులు ఇతర ప్రాంతాలలో పట్టించుకోవడంలేదు.

గంటల పాటు విద్యుత్ లేకపోవడంతో ప్రజలు తీవ్రఇబ్బందుల పాలవుతున్నారు.ఫ్యూజ్ ఆఫ్ కాల్ తో పాటు ఏఈ, లైన్ మెన్ లకు ఫోన్ చేసినా స్పందించడం లేదని,కొంత మంది అధికారులు అసలు ఫోన్ కూడా ఎత్తకపోవడం పట్ల బస్తీల ప్రజలు మండి పడుతున్నారు.ముఖ్యంగా తార నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నల్లగండ్ల, లింగంపల్లి,తార నగర్,శివాజీ నగర్,గోపీనగర్,చందానగర్, హుడా కాలనీ, పాపిరెడ్డి కాలనీ, బృందావన్ కాలనీ,చాలా బస్తీలలో సమస్య జఠిలంగా ఉంది.ఒక్కో సారి రోజులో పదుల సార్లు విద్యుత్ నిలిచిపోతోంది.హైదరాబాద్ నగరంలో అనధికార కోతలు విధిస్తూనే 24 గంటలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



### చెడిపోతున్న గృహోపకరణాలు..

విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు కూడా ఉండడంతో గృహోపకరణాలు కూడా పాడవుతున్నాయని పలువురు వాపోతున్నారు. తరచుగా కరెంటు వస్తూ, పోతూ ఉండడంతో ఇండ్లలో టీవీలు,రిఫ్రిజిరేటర్లు,ఇతర విద్యుత్ వస్తువులు,పరికరాలు చెడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని గతంలో మాదిరి నిరంతరం కరెంటు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని హైదర్ నగర్ డివిజన్ వాసులు కోరుతున్నారు.

### అనధికారికంగా కోతలా.?

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కొన్నేళ్ల పాటు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఇటీవల కాలంలో నగరవ్యాప్తంగా తరచుగా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. అనధికారికంగా కోతలు విధిస్తున్నారు.ఓ వైపు ప్రభుత్వం నిరంతర విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ వాస్తవానికి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.అంతరాయానికి కొంత మంది అధికారులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ నిలిపి వేస్తున్నామని చెబుతున్నారు.ఇలా నగరంలోని చాలా ప్రాంతాలలో అనేక మార్లు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తుండడం పరిస్థితికి అద్దం పడుతుండగా వినియోగదారులకు ఏం జరుగుతుందో అర్థం కానిపరిస్థితులు ఉన్నాయి. దానికి తోడు రాత్రి సమయాలలో కూడా కరెంటు పోవడం, రావడం సర్వసాధారణంగా మారింది. ఇలా ఎందుకు జరుగుతుందన్నదే ఎవరికి తెలియడం లేదు ఎవరు చెప్పడం లేదు.

### నిరంతర సరఫరా చేయాలి.. రవీందర్, పాపిరెడ్డి కాలనీ వాసి.

ఇటీవల కాలంలో తరచుగా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. అసలే వేసవి కాలం ఎండలు మండుతుండగా ఇలా విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడం ఇబ్బందులకు గురిచేస్తోంది. ముఖ్యంగా మధ్యాహ్నం,రాత్రి సమయాలలో చోటు చేసుకుంటున్న కరెంటు కోతలతో చిన్న పిల్లలు, వృద్ధులు పడరాని పాట్లు పడుతున్నారు.దీనికితోడు కరెంటు వస్తూపోతూ ఉండడంతో ఇండ్లలో విద్యుత్ తో నడిచే ఉపకరణాలు చెడిపోతున్నాయి.మరో నెలరోజుల పాటు వేసవి ఎండలు ఉండే అవకాశం ఉన్నందున అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుని విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



### రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేకనే కరెంటు కోతలు..
### దుర్గం శ్రీహరి గౌడ్,కాంగ్రెస్ పార్టీ స్టేట్ సోషల్ మీడియా కన్వీనర్

గత బిఆర్ఎస్ పాలకుల తేబేదారులు వ్యవహరించిన కొంత మంది అధికారులు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తూ.. కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసీ ఓర్వలేక కావాలనే విద్యుత్ కోతలకు పాల్పడుతున్నారన్నారు.సర్ ప్లస్ కరెంటు ఉండి కూడా విద్యుత్ కోతలు విధిస్తున్నారని మండ్డిపడ్డారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా వారి ఆటలు ఇక సాగవని గ ు ర ్ తి ం చ ు కో వా ల ని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారుల చర్యలను గమనిస్తున్నారని త్వరలో వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588